APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

## ఫారెస్ట్‌కే పంగనామాలు!

- నకిలీ అటవీ హక్కు పత్రాల మాయ
- రెవెన్యూ, అటవీశాఖల్ని ఉక్కిరిబిక్కిరి చేసిన మాయగాళ్లు
- ఒక్కో పాస్ బుక్‌కు 25 వేల నుండి లక్ష వరకు డిమాండ్
- బద్రునాయక్ అనే ప్రధాన పాత్రదారుడితో పాటు ఐదుగురు అరెస్ట్



2లో

- చెన్నూరి అన్వేషి, బ్యూరోఛీఫ్ నీలగిరివార్త

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 27-10-2024 | సంపుటి : 15 | సంచిక : 117 | పేజీలు : 12 | వెల : 5/-



## రూ.200 కోట్లు!

- యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీకి ఎంఈఐఎల్ ఫౌండేషన్ విరాళం
- మౌళిక సదుపాయాల కల్పనకు మేఘా కంపెనీ ఆర్థిక చేయూత
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో వర్సిటీకి చెక్కు అందజేత
- అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా యూనివర్సిటీ నిర్మాణం
- ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఎంఈఐఎల్ ఫౌండేషన్

**నీలగిరివార్త - హైదరాబాద్ :**
యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ. 200 కోట్లు కేటాయించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్ లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు కంపెనీ ముందుకు వచ్చింది. శనివారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం

మిగతా 2వ పేజీలో...

## యాష్కీ.. రియాక్షన్!

### ఇంతకీ మధు యాష్కీ కాంగ్రెస్‌లో ఉన్నారా?

ఆయన వ్యాఖ్యలు చూస్తే పార్టీ వైఖరి మీద వ్యతిరేక ధోరణి

జీవన్ రెడ్డి శిష్యుడు గంగిరెడ్డి హత్యకు పోలీసుల నిర్లక్ష్యమే కారణం

బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేల వైఖరి తప్పు పట్టిన యాష్కీ

కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల వైఖరిని గమనిస్తున్నా!

జాతీయ నాయకత్వం చేర్చుకున్న వాళ్ళ విషయంలో వ్యాఖ్యలు

ఈ కామెంట్స్ ఇండైరెక్ట్‌గా హైకమాండ్‌కే తగులుతాయన్న భావన.



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
మధుయాష్కీ కాంగ్రెస్ ద్వారా రాజకీయ అరంగేట్రం 2004లో చేశారు. ఆయన రెండు సార్లు ఎంపీగా అప్పట్లో గెలిచారు. ఆ తర్వాత చూస్తే 2014లో బీఆర్ఎస్ మహిళానేత కవిత చేతిలో ఓటమి పాలు అయ్యారు. ఇక ఆయన అధికారిక పదవుల విషయానికి వస్తే ఆయన కాంగ్రెస్‌లో సీనియర్ నేతగా చలామణి అవుతూ వస్తున్నారు. పదేళ్ల తరువాత కాంగ్రెస్ తెలంగాణా లో అధికారంలోకి వచ్చింది. అయితే కాంగ్రెస్ పార్టీలో చాలా మందికి ఆశలు ఉన్నాయి.ఆ వర-సలో మధు యాష్కీకి కూడా ఆశలు ఉండవచ్చు. ఆయన అయితే తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్ష పీఠాన్ని కోరుకున్నారు.పార్టీ అధినాయకత్వం అయితే ఆయనకు ప్రచార కమిటీ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టింది. మరి ఈ విషయంలో ఆయనలో అసంతృప్తి ఏమైనా?ఉందో? ఏమో తెలియదు కానీ తాజాగా ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు చూస్తే పార్టీ వైఖరి మీద ఆయన ధో-రణులను బయటపెట్టినట్లు అయిందని అంటున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో కి వచ్చిన ఎమ్మెల్యేల వైఖరిని ఆయన తప్పు పడుతున్నారు. వారు ఆస్తులను కాపాడుకోవడానికి వచ్చారు తప్పించి కాంగ్రెస్ పైన ప్రేమతో కానే కాదని అంటున్నారు. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ఎమ్మెల్యే ల వైఖరిని గమనిస్తున్నానని కూడా ఆయన అనడం విశేషం. అయితే కాంగ్రెస్ లో ఎవరు చేరాలన్నా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఆమోదం ముద్ర పడాల్సిందే. అలా చూస్తే కనుక వారిని గుర్తించి గౌరవించి అక్కున చేర్చుకున్నది కాంగ్రెస్ అధినాయకత్వం అని భావించాలి. మరి జాతీయ నాయకత్వం చేర్చుకున్న వాళ్ళ విషయంలో మధు యాష్కీ ఈ వ్యాఖ్యలు ఎలా చేస్తారు అన్నదే ఇక్కడ ప్రశ్నగా ఉంది. అక్కడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదో డిసైడ్ చేసి బీఆర్ఎస్ లో ఉన్న వారిని కాంగ్రెస్ లో చేర్పించినట్లుగా మధు యాష్కీ మాటలు ఉన్నాయని అంటున్నారు. మధు యాష్కీ చేస్తున్న ఈ కామెంట్స్ ఇండైరెక్ట్ గా హై కమాండ్ కే తగులుతాయని అంటున్నారు. ఆయన ఎవరినో టార్గెట్ చేయబోయి కాంగ్రెస్ హై కమాండ్ ని టార్గెట్ చేస్తున్నారా? అన్న చర్చ కూడా జరుగుతోంది. తనకు టీపీసీసీ చీఫ్ పదవి ఇవ్వలేదు అన్న అసంతృప్తితో ఆయన ఈ విధంగా పార్టీ హై కమాండ్ తీసుకున్న డెసిషన్ల మీద మీడియా ముందు మాట్లాడమేంటని తెలంగాణా కాంగ్రెస్ వాదులు అంటున్నారు. ఇదిలా ఉంటే మధు యాష్కీ సొంత పార్టీ ప్రభుత్వంలోని పోలీసు అధికారుల మీద విపక్ష నేతల మాదిరి గా మాట్లాడుతున్నారని అంటున్నారు. జీవన్ రెడ్డి అనుచరుడు గంగిరెడ్డి హత్యకు పోలీసుల నిర్లక్ష్యమే కారణం అని ఆయన

మిగతా 2వ పేజీలో...



2లో

## ఆత్మస్థైర్యం కోల్పోతున్నాం!

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారిన జీవన్ రెడ్డి వ్యవహారం
అనుచరుడు గంగారెడ్డి హత్యతో జీవన్ రెడ్డి మరింత మనస్తాపం
మహేశ్ కుమార్,మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడినా శాంతించని జీవన్ రెడ్డి

## పొంగులేటి చెప్పింది నిజమే!

- జరిగేదదే మాజీమంత్రి ఎర్రబెల్లి
- జరిగేది కాంగ్రెస్ పార్టీలోనే!
- రాజకీయ బాంబులు పేల్తాయన్న వ్యాఖ్యలపై సంచలన వ్యాఖ్యలు
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, జగ్గారెడ్డి మాటలే నిదర్శనం.
- సీఎం, మంత్రులు డైవర్ట్



**పాలిటిక్స్ చేస్తున్నారు.**

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
మాజీమంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.మంత్రి పొంగులేటి కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణలో రాజకీయ బాంబులు పేలుతాయని చెప్పుకొచ్చారు. అక్రమ కేసుల్లో బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అవుతారని సంకేతాలు ఇచ్చారు. ఇప్పటికే పొంగులేటి వ్యాఖ్యలపైన కేటీఆర్ స్పందించారు. దేని కైనా సిద్ధమని స్పష్టం చేసారు. ఇదే సమయంలో పొంగులేటి వ్యాఖ్యల పైన ఎర్రబెల్లి స్పందన ఆసక్తి కరంగా మారింది. మంత్రి పొంగులేటి దీపావళికి ముందే రాష్ట్రంలో స్కామ్‌ల బాంబులు పేలబోతున్నట్లు వ్యాఖ్యానించారు. వీటి పైన బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముమ్మాటికి దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలుతాయని పొంగులేటి చెప్పింది నిజమేనని అన్నారు. అయితే, అవి బీఆర్ఎస్ నేతల పైన కాదని కాంగ్రెస్ పార్టీలో అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలోనే బాంబులు పేలుతాయి.. వాళ్ల కుర్చీలు కదులుతాయని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ముప్పును పొంగులేటి ముందే పసిగట్టారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వాళ్లకు గుర్తింపులేదని వాళ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రోడ్డెక్కుతున్నారని ఎద్దేవా చేసారు. ఎమ్మెల్సీ

మిగతా 2వ పేజీలో...

## బాపట్లలో నల్లనీరు!

మున్సిపాలిటీలో మురికినీరు సరఫరా




2లో

## నాటి సంఘటిత శక్తులే, నేటి అసంఘటిత శక్తులు

### ధృతరాష్ట్రుడి పాత్రలో ప్రభుత్వ వ్యవస్థలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
సింగరేణి అంటే త్యాగాలకు ఓ ప్రతీకగా చెపుతుండటం కోల్ బెల్ట్ వ్యాప్తంగా కనిపిస్తుంది. నల్ల బంగారం వేలికితీయడం కోసం భూ గర్భంలోని రాకాసి బొగ్గు గనుల్లో కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించడం జరుగుతుంది. కార్మికులు తమ చెమట చుక్కలను రక్తంగా మార్చి దేశానికి వెలుగును ఇవ్వడానికి నేటికీ దిన దినం గండంలో సమీదలుగా మారుతున్న బండ క్రింది బతుకులెన్నో ఎన్నెన్నో. సింగరేణి చరిత్రలో కార్మికులు వెట్టిచాకిరికి గురి కావడం, అధికారుల జులుం, కార్మిక వాడల్లో గూండాయిజం, బెదిరింపులను ప్రతిఘటిస్తూ ఉద్యమాలు పుట్టుకరావడం అనేది చరిత్ర. అలా పుట్టుకువచ్చిన కోల్ బెల్ట్ ఉ



ద్యమాలతో ఊర్లకు ఊర్లు వాడలకు వాడలే ఉద్యమాలలో పాలుపంచుకోవడం ఉద్యమకారులకు సహకారాన్ని అందిస్తూ కొన్ని తరాలు ఉద్యమ బాట పట్టడం మళ్ళీ వెనుదిరగటం జరిగింది. కొందరు ఉద్యమం పేరుతో సంఘం పేరుతో బెదిరింపులకు

మిగతా 2వ పేజీలో...

## వివిధ పార్టీల సభ్యత్వాలపై మోజు

- స్థానిక గ్రంథాలయంలో కనిపించని పరిపాలకుల సభ్యత్వాలు!
- స్థానిక గ్రంథాలయంకు లోపించిన భద్రత
- కబ్జా కోరుల ఆక్రమణలలో గ్రంథాలయం స్థలం
- మరుగున పడిపోయిన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ
- కేవలం వంద రూపాయల సభ్యత్వం చెల్లించలేని ధీనస్థితిలో నేటి పాలకులు

2లో



భారతదేశంలో శాస్త్రవేత్తల కన్నా దొంగ బాబాలే ఫేమస్..ఎందుకంటే శాస్త్రవేత్తలు ఒక అంశం పై నిజనిర్ధారణకు రావాలంటే అనేక పరిశోధనలు నిర్వహించిన తర్వాతే శాస్త్రవేత్తలు బయట ప్రపంచానికి వారి ప్రయోగాన్ని చూపుతారు.కానీ వీరితో పోల్చుకుంటే దొంగ బాబాలకే క్రేజ్ ఎక్కువ.

# ఆత్మస్థైర్యం కోల్పోతున్నాం!

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారిన జీవన్ రెడ్డి వ్యవహారం
- అనుచరుడు గంగారెడ్డి హత్యతో జీవన్ రెడ్డి మరింత మనస్తాపం
- మహేశ్ కుమార్,మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడినా శాంతించని జీవన్ రెడ్డి



బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యవహారం రాష్ట్ర కాంగ్రెస్ కు తలనొప్పిగా మారింది. జీవన్ రెడ్డి బహిరంగంగానే పార్టీపై మాట్లాడుతున్నారు. తాజాగా ఫిరాయింపులతో ఆత్మస్థైర్యం కోల్పోయామని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనతో చెప్పకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడంపై ఆయన తీవ్ర ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాలలో కాంగ్రెస్ నుంచి జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ సంజయ్ పోటీ చేశారు. అయితే సంజయ్ గెలుపొందారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో జీవన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమయ్యారు. అయితే మంత్రులు, సీనియర్ నేతలు జీవన్ రెడ్డికి సర్ది చెప్పారు. ఐనప్పటికీ ఆయన అసంతృప్తిగానే ఉన్నారు. జగిత్యాలలో అధికారులు ఏం చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదనతో ఉన్నారు. తాజాగా జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డి హత్యతో జీవన్ రెడ్డి మరింత మనస్థాపం చెందారు. గంగారెడ్డి హత్య చేసిన నిందితుడిని పట్టుకోవాలని రోడ్డు పై బైఠాయింపు కార్యక్రమం చేపట్టారు.ఆయనకు తోడుగా ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్ నిరసనలో పాల్గొన్నారు. పోలీసులు తన మాట వినడం లేదని జీవన్ రెడ్డి ఆరోపించారు. అలాగే హత్య చేసిన నిందితుడు ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జీవన్ రెడ్డితో మాట్లాడారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగిత్యాల జరుగుతున్న పరిణామాలను జీవన్ రెడ్డి మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా జీవన్ రెడ్డితో మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఐనప్పటికీ జీవన్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుయాష్కీ గౌడ్ జగిత్యాల వెళ్లి జీవన్ రెడ్డిని కలిశారు. ఆయన్ను బుజ్జగించే ప్రయత్నం చేశారు. అన్నీ అధిష్ఠానం చూసుకుంటుందని చెప్పారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా పలు వ్యాఖ్యలు చేశారు.జీవన్‌రెడ్డి ఒంటరి కాదని అన్నారు.సమయం వచ్చినప్పుడు జగ్గారెడ్డి అండగా ఉంటానని చెప్పారు. జీవన్‌రెడ్డి రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్‌లోనే కొనసాగిందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డికి అడుగడుగునా కష్టాలు వస్తున్నాయని చెప్పారు. జీవన్‌రెడ్డి ఆవేదన మీడియాలో చూసిన తర్వాత చాలా బాధ అనిపించినట్లు జగ్గారెడ్డి చెప్పారు. జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని ఎందుకు ఓడగొట్టారో? తెలియడం లేదన్నారు. సంగారెడ్డి ప్రజలు తనను ఎందుకు ఓడించారు అర్థం కావడం లేదన్నారు.

# ఫారెస్ట్‌కే పంగనామాలు!

- నకిలీ అటవీ హక్కు పత్రాల మాయ
- రెవెన్యూ, అటవీశాఖల్ని ఉక్కిరిబిక్కిరి చేసిన మాయగాళ్లు
- ఒక్కో పాస్ బుక్‌కు 25 వేల నుండి లక్ష వరకు డిమాండ్
- బద్రునాయక్ అనే ప్రధాన పాత్రదారుడితో పాటు ఐదుగురు అరెస్ట్




చెన్నూరి అన్వేషి - బ్యూరోచీఫ్ నీలగిరివార్త :

వాళ్లు మహా మాయగాళ్ళు చదివింది ఏడో తరగతి కానీ చేసిన పని రాష్ట్రాన్ని షేక్ చేసింది. నకిలీ అటవీ హక్కు పత్రాలు ముద్రించి అటవీ భూములకు ఎసరు పెట్టారు.అంతే కాదు వాటిని బ్యాంక్ లో తనఖాపెట్టి లక్షలాది రూపాయల రుణాలు పొందారు. వరంగల్ కేంద్రంగా సాగిన ఆ నకిలీ అటవీ హక్కు పత్రాల హైటెక్ రాకెట్ ఇప్పుడు రెవెన్యూ, అటవీశాఖను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ములుగు, మహబూబాబాద్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈ నకిలీ పాస్ బుక్స్ చెలామణి చేసినట్లు పోలీసులు గుర్తించారు. దశాబ్దాల తరబడి రగులుతున్న పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపడం కోసం ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తుంటే ఈ కేటుగాళ్లు మరో కొత్త సమస్యగా మారారు. ఏకంగా నకిలీ అటవీ హక్కుపత్రాలు సృష్టించి బ్యాంకులకు కన్నమేశారు. వందలాది ఎకరాల అటవీ భూములకు ఎసరు పెట్టారు. వరంగల్ జిల్లా నర్సంపేట కేంద్రంగా జరిగిన ఈ దందా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని షేక్ చేస్తోంది. ములుగు జిల్లాలో అటవీశాఖ అధికారులు ఈ హైటెక్ రాకెట్ ను గుట్టురట్టు చేశారు. నకిలీ అటవీ హక్కు పత్రాలు ముద్రించిన ఈ ముఠా కలెక్టర్ సంతకంతో సహా డీఎఫ్ఓ,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సంతకాలు ఫోర్జరీ చేశారు. హక్కు పత్రాలపై ముద్రించే హోలోగ్రామ్ తో సహా, లబ్ధిదారుని డేటా క్యూ ఆర్ కోడ్ కూడా నకిలీవే క్రియేట్ చేసి నకిలీ హక్కుపత్రాలు తయారుచేశారు. ఈ నకిలీ హక్కు పత్రాలతో ఏకంగా బ్యాంకులను బురిడీ కొట్టించారు. ములుగులో బ్యాంక్ ఇప్పటికే తొమ్మిది మంది బ్యాంక్ రుణాలు కూడా పొందారు. నకిలీ అటవీ హక్కు పత్రాల బాగోతం ములుగు ఫారెస్ట్ అధికారుల దృష్టికి రావడంతో తీగలాగితే డొంక కదిలింది. నర్సంపేట కేంద్రంగా ఈ నకిలీ హక్కుపత్రాల దందా జరిగినట్లు గుర్తించారు. ఒక్కో పాస్ బుక్ కు 25 వేల నుండి లక్ష రూపాయల వరకు తీసుకున్నారని అటవీశాఖ అధికారులు గుర్తించారు. బద్రునాయక్ అనే ప్రధాన పాత్రదారునితో పాటు ఐదుగురిని అరెస్ట్ చేశారు. అరెస్టుచేసిన అటవీశాఖ అధికారులు తెర వెనుక సూత్రధారులు పాత్రధారుల గుట్టు లాగుతున్నారు. మరో ఆరుగురు అసలు ముఠా ఉన్నట్లు గుర్తించారు. వారంతా ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఇప్పటికే భారీ ఎత్తున నకిలీ పాస్ బుక్స్ గుర్తించారు. వాటిలో కొన్ని స్వాధీనం చేసుకున్నారు. ములుగు, మహబూబాబాద్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈ నకిలీ పాస్ బుక్స్ చెలామణి చేసినట్లు గుర్తించారు. అసలు ఈ హైటెక్ రాకెట్ ఎలా వెలుగులోకి వచ్చింది? బ్యాంకులను ఎలా మోసం చేశారో మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఒక లక్ష 51 వేల మంది పోడు రైతులకు హక్కు పత్రాలు జారీ చేసింది. మొదట షెడ్యూల్ ట్రైబల్స్ కు మాత్రమే హక్కు పత్రాలు జారీ చేసింది. ఇదే అదునుగా భావించిన ఈ కేటుగాళ్లు నకిలీ హక్కుపత్రాలు సృష్టించి దర్జాగా అటవీ భూములు స్వాహా చేసే ప్రయత్నం చేశారు. గిరిజనులే కాదు. గిరిజనేతరుల పేరుతో కూడా ఈ నకిలీ హక్కు పత్రాలు తయారు చేసే సంతలో సం-ఌకులా అమ్మారు. ఏడో తరగతి చదివిన భద్రునాయక్ ఈ దందాకు ప్రధాన సూత్రదారి పాత్రదారి కావడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యికి పైగా నకిలీ హక్కు పత్రాలు చెలామణి అవుతున్నట్లు సమాచారం. ఈ నకిలీ హక్కుపత్రాల దందా మంత్రి సీతక్క దృష్టికి రావడంతో మంత్రి సీరియస్ అయ్యారు. ఈ ముఠా పై కఠిన చర్యలు తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అటవీ శాఖాధికారుల(డీఎఫ్ఓ)ను ఆదేశించారు.




# వివిధ పార్టీల సభ్యత్వాలపై మోజు

- స్థానిక గ్రంథాలయంలో కనిపించని పరిపాలకుల సభ్యత్వాలు!
- స్థానిక గ్రంథాలయంకు లోపించిన భద్రత
- కబ్జా కోరుల ఆక్రమణలలో గ్రంథాలయం స్థలం
- మరుగున పడిపోయిన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ
- కేవలం వంద రూపాయల సభ్యత్వం చెల్లించలేని ధీనస్థితిలో నేటి పాలకులు

బ్యూరో ఇంచార్జ్
(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరి వార్త:

భారతదేశంలో శాస్త్రవేత్తల కన్నా దొంగ బాబాలే ఫేమస్..ఎందుకంటే శాస్త్రవేత్తలు ఒక అంశం పై నిజనిర్ధారణకు రావాలంటే అనేక పరిశోధనలు నిర్వహించిన తర్వాతే శాస్త్రవేత్తలు బయట ప్రపంచానికి వారి ప్రయోగాన్ని చూపుతారు.కానీ వీరితో పోల్చుకుంటే దొంగ బాబాలకే క్రేజ్ ఎక్కువ. ఎలా అంటే బ్లాక్ మనీ దాచుకోవడానికి దేశంలో కొందరు అవినీతి పరిపాలకులు అక్రమ మార్గాలలో సంపాదించుకున్న సొమ్ములను దాచుకోవడానికి బ్లాక్ మనీ పరిపాలకులు తయారు చేసుకున్న వారే ఈ దొంగ బాబాలు.ఇటువంటి తరుణంలో కొందరు ప్రజా పరిపాలకులు వివిధ పార్టీల సభ్యత్వాల రుస-ుములు ఎంతైనా సరే చెల్లించడానికి వెనకాడడం లేదు.మా పార్టీ ముందంజలో ఉండాలాన్నే ఆకాంక్ష మంచిదే. ఒకటే ముందంజలో ఉంటే సరిపోతుందా..?మన ఊరు ముందంజలో ఉండాల్సిన అవసరం లేదా..?అంటూ ఆయా రాజకీయ పార్టీలలో కొందరు స్వార్ధపరులను సామాజిక కార్యకర్త పి. మరియమ్మ సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఎర్రగొండపాలెం గ్రంథాలయంకు కేవలం 100 రూపాయలు మాత్రమే సభ్యత్వ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అయినప్పటికీ వివిధ పార్టీల నేతలు కొందరు స్థానిక గ్రంథాలయం అభివృద్ధిలో కూడా మీ వంతు ప్రోత్సాహం చూపించాల్సిందిగా కోరుతున్నారు. నేటికీ గ్రంథాలయం నిర్మాణానికి ప్రభుత్వం సరిగ్గా ఆరు సెంట్ల స్థలాన్ని కేటాయించగా, అందులోనూ ఒకటిన్నర సెంటు స్థలం ఇప్పటికే కబ్జాకు గురైందన్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ నేటి బాధ్యత గల ప్రజా పాలకులు నోరు మెదపకపోవడంతో సభ్య సమాజంలో మీ వంతు బాధ్యత ఎక్కడ నిర్వర్తిస్తున్నారో..?మీయొక్క అంతఃకరణ శుద్ధితో ప్రశ్నించుకోండి అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీల నేతలు,ప్రభుత్వ విద్యాపకులు,ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు,విద్యార్థులు స్పందించి మన ఊరు..మన గ్రంథాలయాన్ని కాపాడుకుందాం అంటూ ఆమె పిలుపునిచ్చారు.

# యాష్కీ.. రియాక్షన్!

మొదటిపేజీ తరువాయి..

ఆరోపిస్తున్నారు. ఈ హత్య గురించి డీజీపీకి ఫిర్యాదు చేస్తామని కూడా అన్నారు. మొత్తం మీద చూస్తే మధు యాష్కీ ఈ విధంగా చేసిన వ్యాఖ్యల పట్ల చర్చ అయితే సాగుతోంది. మరో నెలలో కాంగ్రెస్ తెలంగాణాలో అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి హై కమాండ్ తో పాటు రేవంత్ రెడ్డి రెక్కల కష్టం క్యాడర్ పనితనం ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఇక కాంగ్రెస్ లో చూసుకుంటే ఎంతో మంది సీనియర్లు ఉన్నారు.వారంతా కూడా హై కమాండ్ చెప్పినట్లుగా పార్టీ లైన్ లో నడుస్తున్నారు. మధుయాష్కీ అయితే ఈ విధంగా కామెంట్స్ చేయడం ద్వారా ఏమి చేద్దా మని అనుకుంటున్నారు అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇంతకీ ఆయన కాంగ్రెస్ లో ఉన్నారా? ఉండే అలా మాట్లాడుతున్నారా? అని కూడా అంటున్నారు. జీవన్ రెడ్డిని పరామర్శించడంతో తప్పు లేదు, పార్టీ న్యాయం చేస్తుంది అని భరోసా ఇచ్చేంతవరకూ అభ్యంతరం లేదు కానీ తమ ప్రభుత్వం మీద ఇండైరెక్ట్ గా కామెంట్స్ చేస్తున్నారు అన్న భావన కనుక మరింతగా వ్యాపిస్తే అది కాంగ్రెస్ కే చేటు తెస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైనా మధుయాష్కీ మాటలు వ్యాఖ్యలు అయితే చర్చ-నీయాంశం అవుతున్నాయని అంతా అంటున్న నేపథ్యంలో భవిశ్యత్ లో ఏమి జరుగుతుందో?చూడాల్సిఉంది.

# రూ.200 కోట్లు!

మొదటిపేజీ తరువాయి..

పంచుకునేందుకు మెఘా కంపెనీ చర్చలు జరిపింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలంలో మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగస్ట్‌లోనే యూనివర్సిటీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అక్కడ అధునాతన బోధన సదుపాయాలతోపాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన వర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా డిజైన్లకు తుదిరూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పా ట్లు చేసుకోవాలని చెప్పారు. ప్రభు త్వం తరఫున అందుకు అవ-సరమై న సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# బాపట్ల మున్సిపాలిటీలో తాగునీటిలో మురికినీరు

- గడిచిన 16యేళ్ళుగా బాపట్ల ప్రజలకు త్రాగునీటి ఇక్కట్లు
- గత ప్రభుత్వంలో కోన రఘుపతి ఇచ్చినహామీ నీటి మీద రాతలే
- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్పందిచాలంటూ ప్రజలు విజ్ఞప్తి
- ప్రజల గొంతుకై పోరాడుతున్న జై భీమ్ రావ్ భారత పార్టీ బాపట్ల జిల్లాధ్యక్షులు పర్రె కోటయ్య



బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరి వార్త:

బాపట్ల పట్టణ మున్సిపాలిటీ పరిధిలో "మూర్తి రక్షణ నగరం"దగ్గర నుండి బాపట్ల పట్టణ ప్రజలందరికీ త్రాగు నీరు అందించే పైపులైను ప్రతిసారి లీకులు అవ్వటం జరుగుతుందన్ని శనివారం నాడు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్రజల గొంతుకై పోరాడుతున్న జైభీమ్‌రావ్ భారత పార్టీ బాపట్ల జిల్లాధ్యక్షులు పర్రె కోటయ్య ఆధ్వర్యంలో తన బృంద సభ్యులతో స్వయంగా పరిశీలించి అనంతరం సమావేశం నిర్వహించడం జరిగింది. కాలం చెల్లిన పైపులైన్ అవటం వలన ప్రతిసారి లీకులు అవటం వలన బాపట్ల పట్టణ ప్రజలు త్రాగునీరుకి చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ పైపు లైను వేసి నేటికీ సుమారుగా 16 సంవత్సరాల అవుతుంది. గత ప్రభుత్వ హయాంలో కోన రఘుపతి కొత్త పైపు లైను వేసి బాపట్ల పట్టణ ప్రజలకు త్రాగు నీరుకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తానని చెప్పటం జరిగింది.కానీ రఘుపతి ఇచ్చిన హామీ నీటి మీద రాతలు లాగానే ఉండిపోయిందంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఇప్పుడైనా సరే కొత్త 500 బీడు పైపులు వేసి బాపట్ల పట్టణ ప్రజలుకు త్రాగునీరుకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని పర్రె కోటయ్య, కొచ్చర్ల వినయరాజు సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# నాటి సంఘటిత శక్తులే, నేటి అసంఘటిత శక్తులు

మొదటిపేజీ తరువాయి..

పాల్పడటం సామాన్యులు, అధికారులు, నాయకులు ఇలా అనేకమందిని ఈ ఉద్యమకారులు హత్యలు చేయడం ఆనవాయితీగా మారింది. ఈ క్రమంలోనే మొదలైన ఉద్యమ బాట కోల్ బెల్ట్ నుండి నేడు దేశంలో రెడ్ కార్డియార్ గా పిలుస్తున్న ఘడిచిరోలి మీదిగా జంగల్ మహల్ ఛాతిస్ ఘఢ్ వరకు సాగిన ప్రయాణంలో అనేకమంది ఉద్యమకారులు వారికి సహకరించిన మైదాన ప్రాంతంలోని వారు సైతం అమరత్వం పొందటం జరిగింది. కోల్ బెల్ట్ నుండి పూర్తి కాలం ఉద్యమ బాట పట్టిన వారు ప్రస్తుతం కొందరు వెళ్లమీద లెక్కపెట్టే సంఖ్యలో మిగిలి వుండగా వారికి టచ్ లో ఉన్న వారు నేటికీ లేకపోలేదు అనే సంఘటనలకు సజీవ సాక్ష్యం అడపాదడపా వెలస్తున్న ఆకాశరామన్న ఉత్తరాలు అద్దం పడుతోంది. అలాగే లొంగిపోయిన వారు పట్టుబడిన వారు సత్సంబంధాలు ఉన్న వారు దశాబ్దాలుగా కోల్ బెల్ట్ రాజకీయాలను శాసిస్తు కొందరు ఉండగా, మరికొందరు ఆర్థికంగా, రాజకీయంగా, వ్యాపార పరంగా, ఇల్లిగల్ సెటిల్మెంట్స్, బెదిరింపులు బ్లాక్ మెయిలింగ్, దో నెంబర్ దందాలు చేస్తూ అత్యంత నిరుపేదరికం నుండ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉద్యోగులు అధికారులుగా ఉన్న అందరూ కలిసి ఓ పెద్ద రహస్య వ్యవస్థను బలోపేతం చేసుకోవడం అందులో ముఖ్య భూమిక గూఢచర్యం ఏర్పాటు చేయడం బెల్ట్ వ్యాప్తంగా కనిపిస్తుంది. ఉద్యమాలకు సాక్ష్యంగా రకరకాల సాహిత్యం వెలుగులోకి తేవడం వారిని వారు ఆకాశమంత ఎత్తులో కీర్తించుకోవడం పుస్తకాల ప్రచారణకు సమాజంలోని పెద్ద మనుష్యులు ఆర్థిక సహాయం రహస్యంగా చేయడం జరుగుతుంది. ఇది అంత నాణ్యానికి ఒక వైపు అయితే వీరి కదలికలపై పరిశోధన జరపడానికి ముందు వరుసలో ఉన్నవారు అధికారులు ఉద్యోగులు అయితే బదిలీలు కావడం సామాన్యులు మరి ముఖ్యంగా వృత్తిపరమైన జర్నలిస్టులు అయితే బెదిరింపులకు, ఆరోపణలకు, దాడులకు గురి కావడం సాధారణం. కుక్కను చంపాలంటే ముందుగా దాన్ని పిచ్చి కుక్కగా ముద్ర వేయాలని అన్నట్లుగా సమాజం నుంచి కొందరిని వేరు చేయడం అందుకోసం అవసరమైన అన్ని అస్త్రాలను ప్రయోగించడం చివరకు గుర్తు తెలియని వాహనాలు ఢీకొని డేగల్ సాయి మహేందర్ జర్నలిస్ట్ మాదిరిగా మృతి చెందడం జర్నలిస్టుల తలరాతగా కోల్ బెల్ట్ లో మారింది.

**ధృతరాష్ట్రుడి పాత్రలో ప్రభుత్వ వ్యవస్థలు..**

ధృతరాష్ట్రుడి పాత్రలో ప్రభుత్వ వ్యవస్థలు ఉన్నాయి అనడానికి రాష్ట్ర ఏర్పాటు నుంచి రాష్ట్రంలోని రాజకీయాల పనితీరును పరిశీలిస్తే సరిపోతుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కావచ్చు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావచ్చు ఇరువురు దారి బారి ప్రాజెక్టులు. అధికారం కోసం వచ్చే ప్రజాప్రతినిధులు ఉద్యమకారుల మాటలు చరిత్రను పూర్తిగా నమ్మి వారికి అతి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కేవలం రెండు వర్గాలైన రాజకీయ పార్టీలకు మాత్రమే మేలు చేకూరుతుంది. బారి ప్రాజెక్టుల ద్వారా పేదరికం నిర్మూలన కాదు పేదలు అదో పాతాళానికి తొక్కబడి మధ్య తరగతి ప్రజలు పేదరికంలో నెట్టివేయబడటం అత్యంత భయానక వాస్తవాలను తెలిసిన జనం కోసం అంటూ ట్యాగ్ ధరించిన వ్యక్తులు మౌనంగా ఉండటం కొందరికి లాభదాయకం తప్ప ప్రజలకు ముమ్మాటికీ కాదు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అత్యంత ప్రమాదకరమైన విధానాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నా ప్రజాప్రతినిధుల తీరుతెన్నులు అన్ని తెలిసిన బాధ్యతగల ప్రభుత్వ వ్యవస్థలు ధృతరాష్ట్రుడి పాత్ర పోషించడం తప్ప మరో అడుగు ముందుకు వేయగలదంటారా?..

# పొంగులేటి చెప్పింది నిజమే!

మొదటిపేజీ తరువాయి..

జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మాటలే ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. అదే విధంగా సీఎం రేవంత్ కు పార్టీ హైకమాండ్ అప్పాయింట్ మెంట్ ఇవ్వటం లేదని వ్యాఖ్యానించారు. ఎలాంటి విచారణ ప్రభుత్వం చేసినా అభ్యంతరం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకే ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేతలు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని దయాకర్ రావు విమర్శించారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త





## టీడబ్ల్యూజేఎఫ్ నేత యూసుఫ్‌కు బెయిల్

- రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపిన యూసుఫ్



హైదరాబాద్ నీలగిరి వార్త

అక్రమ కేసులో అరెస్టయి బెయిల్ పై విడుదలైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు మహ్మద్ యూసుఫ్ ను పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కలిశారు. శనివారం హైదరాబాద్ వచ్చిన యూసుఫ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ఎల్గొయి ప్రభాకర్, నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యుడు పద్మనాభరావు తదితరులను మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిన విషయం తెలుసుకుని వెంటనే స్పందించి తనను జైల్లో పరామర్శించి, తన విడుదలకు కృషి చేసిన ఫెడరేషన్ రాష్ట్ర నాయకులకు యూసుఫ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 26.

ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్సన్ బాబు ఆదేశాల మేరకు, మండల కేంద్రమైన పెద్దదోర్నాలోని నట్రాజ్ సెంటర్, అమ్మవారి బజారులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ప్రతి కుటుంబంలో 100 రూపాయల సభ్యత్వ నమోదు చేసుకోవాలని, ప్రమాద బీమా 2 లక్షల రూపాయల నుండి5 లక్షల రూపాయల వరకు పెంచడంతో పాటు వారి కుటుంబానికి విద్య, వైద్య, సహాయాలను కూడా తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జునరెడ్డిఅన్నారు.ఈ కార్యక్రమంలో టి. ఎన్. టి. యు.సి. బట్టు.సుధాకర్ రెడ్డి,దొడ్డ.శేషాద్రి, పి. చంటి.,మౌలాలి,ఇస్మాయిల్, కె. శ్రీనివాస యాదవ్, తాటి రెడ్డి, రఫీ, దానం, ఖాన్, భాష,మధు,చిన్న మౌలాలి,శ్రీను,టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దోర్నాల్లో రక్తదాన శిబిరం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 26.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం దోర్నాలోని స్థానిక శ్రీనివాస లాడ్జి పక్కన ఆపద్బంధు సర్వీస్ సొసైటీ, ఆపద్బంధు బ్లడ్ సెంటర్ ఫౌండర్ మరియు ప్రభుత్వం వైద్యులు, డాక్టర్, సాయి కిరణ్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. పెద్దదోర్నాలోని భారతి సిమెంట్, జయ గోవర్ధన్ ట్రేడర్స్ సిమెంట్ తిరుమల్ రెడ్డి. జగదీశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి లాంచనముగా ప్రారంభించారు. మండల పరిధిలోని యువత ఎంత ఉత్సవముగా పాల్గొని రక్తదానం చేశారు.సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి ఆధ్వర్యంలో15 మంది డ్రైవర్లు పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్,సాయి కిరణ్ రెడ్డి, జయ గోవర్ధన ట్రేడర్స్ ప్రోప్రేటర్. తిరుమలరెడ్డి.జగదీశ్వర్ రెడ్డి, పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి,దగ్గుల.శివ కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైసిపి పార్టీ బలోపేతం పై దృష్టిసారించాలి
## రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



కర్నూలు నీలగిరి వార్త (26 అక్టోబరు)

కర్నూలు ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యేలు,నియోజవర్గ ఇన్చార్జులు,పార్టీ నాయకులతో సమావేశమైన రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం పై దృష్టి సారించాలని జిల్లా,నియోజవర్గ, మండల,గ్రామ స్థాయిలో పార్టీ కార్యవర్గాన్ని సిద్ధం చేయాలని వైసిపి నాయకులకు సూచించారు నియోజకవర్గ సమన్వయకర్తలతో చర్చించి పార్టీ పోస్టుల్లో నియామకాలు చెయ్యాలని పార్టీ కోసం శ్రమించిన వారికే కీలక పదవులు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూల్,నంద్యాల, అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి,కాటసాని రాంభూపాల్ రెడ్డి,ఎమ్మిగనూరు నియోజవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక ఎమ్మెల్యేలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చేష్టలుడిగిన సర్కారు - ఆలయ నిర్వహణలో తకరారు

**ఆలనా పాలన లేని కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం**

**నిద్రమత్తులో జోగుతున్న దేవాదాయ శాఖ**

**కొందరు గుత్తాధిపత్యంలో ఆలయ నిర్వహణ**

**గిరిజన హక్కులన్నీ హులక్కేనా**

ఇల్లందు/ నీలగిరి వార్త అక్టోబర్ 26:

ఎంతో ప్రాచుర్యం పొందిన కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం నిర్వహణ లోపంబుష్టంగా మారింది అనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన చారిత్రకమైన అవసరం ఎంతైనా ఉంది అనడంలో సందేహం లేదు. భక్తుల సౌకర్యాలతో పాటు ఆలయం వద్ద వచ్చే ఆదాయ వ్యయాలకు సంబంధించి కూడా అనేక విమర్శలు తలెత్తుతున్నాయి.దీని సంబంధించి అనేక అంశాలు రోజురోజుకు వెలుగులోకి వస్తుండడం గమనార్హం. వాస్తవానికి ఈ ఆలయ నిర్వహణకు సంబంధించి పరిశీలించిన పక్షంలో డోలతనం బయటపడుతోంది.కోట మైసమ్మ అమ్మ వారి దేవాలయం పట్టాభి వారి తాతలు స్థానిక గిరిజనులు కష్ట పడితే పర్స



కుటుంబం నిర్మించినంత మాత్రాన తాతలు, తండ్రులు, పిల్లలు, వారి పిల్లలు గుడి చైర్మన్లు గా కొనసాగాలని రూల్స్ ఏమైనా ఉన్నాయా అనే ప్రశ్నలు దయిస్తున్నాయి.

**దండెత్తుతున్న గిరిజన సంఘాలు**

ఇంకెన్నాళ్లు ఈ దొర వారి దోపిడీ అని గిరిజన సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండిపడుతున్నారు. దీనిపై ఏండోమెంట్ శాఖ మాత్యులు కొండా సురేఖ చొరవ తీసుకోని అన్యాయాన్ని అరికట్టాలని వారు కోరుకుంటున్నారు.లిదొర వారి ఆగడాల పై ఐటీడిఏ పిఓ సాబ్ స్పందించి చర్యలు తీసుకోని గిరిజన ప్రజల హక్కులు కాపాడాలి అనే డిమాండ్కు బలం చేకూరుతున్నది.

**లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అజ్మీరా శివ నాయక్**

ఎప్పుడో తాతల కాలంలో మా గిరిజన,బడుగు బలహీన వర్గాల ప్రజలు కష్ట పడితే ఇది సాధ్యమైందని చెప్పారు.ఇదిగో ఇలా మేమే గుడి కట్టించాము కాబట్టి ,మేము, మా పిల్లలు వారి పిల్లలు తరతరాలు ఇక్కడే చైర్మన్ పదవిలో ఉండి రాజ్యమేలుతాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదు అని అంటున్నారు.గుడిని కట్టడంలో దొరవారి కుటుంబం కంటే మా గిరిజన జాతి కష్టమే ఎక్కువ ఉంది కాబట్టి తక్షణమే గౌరవప్రదంగా పట్టాభి రామారావు దొర గారు ఆ పదవి నుండి వైదొలాగాలి అని కోరుతున్నారు.అలాగే చైర్మన్ మరియు సభ్యులను కొత్తగా ఎన్నుకోవాలి. లేకపోతే మా గిరిజన జాతిని జాగృతం చేసి ఆందోళనకు దిగడం ఖాయం అని పేర్కొన్నారు. అలాగే ఈ విషయం పై ఐటీడీఏ పిఓ గారు తక్షణమే విచారణ చేపట్టి గుడి హక్కులను ఐటీడీఏ పరిధిలోనికి తీసుకోని నిర్వహణ చేపట్టాలని కోరుకుంటున్నానన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జీవో 1395ను సవరించాలి

**- మీడియా అకాడమీ చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి**

**- అక్రిడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి**

**- మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

హైదరాబాద్ నీలగిరి వార్త

జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను



అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా



అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ చైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా, చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య మిత్రులకు జీతాలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలంటూ నిరసన

పెద్ద దోర్నాల అక్టోబర్ 26.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం లోని గవర్నమెంట్ హాస్పటల్లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలు( వైద్య మిత్రులు ) మందగిరి. చంద్రశేఖర్, ఎస్.సాంబయ్య లు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో ఆరోగ్యశ్రీలో సుమారు18 సంవత్సరముల నుండి ఆరోగ్య మిత్రులుగా పనిచేస్తున్నాము.ఇప్పటివరకు కనీస వేతనం గానీ ఉద్యోగ భద్రత గాని, క్యాడర్ గాని, ఏ ప్రభుత్వం కల్పించలేదు. 18 సంవత్సరముల నుండి గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న మాకు ఇచ్చే జీతం13000 వేల రూపాయలు మాత్రమే,ఒక రోగి హాస్పటల్ కు వచ్చిన దగ్గర నుండి బాగా ఇంటికి వెళ్లేంతవరకు వారి కి ఆరోగ్య శ్రీ ద్వారా సేవలందిస్తున్నాము.మాకు ప్రభుత్వంఇచ్చే పథకాలు కూడా వర్తించటం లేదు అని ఆరోగ్య మిత్రలు మందగిరి. చంద్రశేఖర్, ఎస్. సాంబయ్యలు ఒక ప్రకటనలోశనివారం తెలిపారు.మా పిల్లలు, మా కుటుంబము ఎలా పోషించుకోవాలి, చాలి, చాలని, జీతాలతో ఇబ్బందులు పడుతున్నాము. ఇప్పుడు మరలా ఈ ఆరోగ్య శ్రీపథకాన్ని ఇప్పుడున్న గవర్నమెంట్. ఎన్టీఆర్ వైద్య సేవగా మార్చడం జరిగింది.ఇప్పుడు ఈ పథకాన్ని ప్రైవేట్ ఏజెన్సీకి అప్పుజెప్పడం జరుగుతుందని మందగిరి. చంద్రశేఖర్, ఎస్. సాంబయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు.18 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మాకు ప్రైవేట్ పరం చేస్తే ఉద్యోగం కోల్పోతామని బాధతో నిరసన కార్యక్రమాలు, ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.రాష్ట్రంలో దాదాపు 3 వేల మంది ఆరోగ్య మిత్రులుగా పనిచేస్తున్నారు. ఆరోగ్య మిత్రలు అందరూ డిగ్రీ, ఫార్మసీ, బీఎస్సీ, నర్సింగ్ చదువుకున్నవారు. మా చదువుకు తగ్గ జీతం లేక 18 సంవత్సరాల తో బాధపడుతున్నాము.కావున ఇప్పటికైనా ఈ ప్రభుత్వము, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా. చంద్రబాబు నాయుడు, ఆరోగ్య మంత్రి మాకు ఉద్యోగ భద్రత, క్యాడర్ సమాన పనికి,సమాన వేతనము,హెచ్. ఆర్ పాలసీ,గవర్నమెంట్ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు,గత వారం రోజుల నుండిఅనేక




రకాలుగానిరసన కార్యక్రమాలు చేస్తున్నాము. మాకు ఈ లోపు ఎటువంటి న్యాయం, జరగకపోతే 29 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవ లో పని చేస్తున్న ఉద్యో గులందరూ విధులు బహిష్కరించి,ధర్నా చేస్తామని ఆరోగ్య మిత్రులు మందగిరి. చంద్రశేఖర్,ఎస్. సాంబయ్యలు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.

## టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు నీలగిరి వార్త ( 26అక్టోబర్)

ఎమ్మిగనూరు పట్టణం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ దివంగత నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ , సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంతో రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు నియోజవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు సీనియర్ కార్యకర్తగా కొనసాగుతున్న మునిరుద్దీన్ కు ఎమ్మెల్యే ఆయనకు మొదటి సభ్యత్వం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆయనకు శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనతో పాటు 15 మంది శాశ్వత సభ్యత నమోదు చేసుకోవడం జరిగింది



అని తెలిపారు. గతం కంటే ఎమ్మిగనూరు నియోజవర్గం తరఫున ఎక్కువ సభ్యత్వం నమోదుకు శ్రీకారం చుడుతామన్నారు.



కార్యకర్తలకు అండ, భరోసా కల్పించే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ ఎన్నికలు

**ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులుగా ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా కొంక రాజేశ్వర్..**




జహీరాబాద్ నీలగిరి వార్త 26:
జహీరాబాద్ పట్టణంలోని బసవ ఫంక్షన్ హాల్ నందు శనివారం జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 5 గురు సభ్యులు గల జిల్లా సమాజ్ ఎన్నికల కమిటి వీరిని సర్వ సభ్య కమిటీ తీర్మానం మేరకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లడుతూ తాము జిల్లాలోని సమాజ్ బందువులకు అండగా వుంటూ, సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలు అధికారులుగా సమాజ్ పెద్దలు శివచంద్ర పాటిల్, మల్లికార్జున్ పాటిల్, సుధాకర్, బస్వారాజ్, జహీరాబాద్ సమాజ్ అధ్యక్షులు రాజు షెట్కార్, కార్యదర్శి సుభాష్, సమాజ్ పెద్దలు మడపతి బస్వారాజ్, యంపల్లి నాగేంద్రప్ప జిల్లాలోని వివిధ గ్రామాల సమాజ్ పెద్దలు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 26:
మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పన పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పరిచేందుకు శాఖల వారీగా ప్రతి పాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్,ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ,టూరిజం అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపాదనలు తయారుచేసి అందించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సూచించా రని చెప్పారు.ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిపాదన సిద్ధం చేసే దిశగా చర్చిస్తున్నట్లు చెప్పారు.మెదక్ ఎంట్రన్స్ లో వెల్కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చే విధంగా చూపరులను ఆకట్టుకునే విధంగా తయారు చేయించాలన్నారు, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్లో
కుక్కల, కోతులజంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం,వైద్య కళా శాల ప్రాంగణంలో హాస్పటల్,స్టాఫ్ క్వార్టర్స్ సిబ్బంది వసతి గృహాలు, ఎస్టిమేట్స్ సిద్ధం చేయడం,టూరిజం అభివృద్ధి, ఏడుపాయల వనదుర్గ దేవాలయానికి సంబంధించి రోడ్డు వైడింగ్ హోటల్ కం టూరిజం గెస్ట్ హౌస్,మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు,మెదక్ చర్చి, సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరా లు పూర్తి చేసుకుని సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని చర్చి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా మెదక్ చర్చి ప్రాంగణంలో సభ్యులతో సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు.మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్అండ్బి గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధి లో చిల్డ్రన్స్ పార్క్, ఇరిగేషన్ చెరువులు మినీ ట్యాంక్ బండ్స్,మెదక్ పోర్ట్ అభివృద్ధి,పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పా టు చేసే దిశగా నివేదిక తయారు చేయాల న్నారు.మౌలిక సదుపా యాలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఆర్అండ్బి పంచాయతీరాజ్, ఇరిగేషన్, దేవాదాయ,వైద్య,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి

**జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 26:
మెదక్ జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత పోలీస్ డివిజినల్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందగలరు. దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించగలరు. ఎవ్వరయిన సంబంధిత పోలీస్ డివిజినల్ స్థాయి అధికారి నుండి అనుమతిలేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు -1884 మరియు రూల్స్ -1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడు ను. టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి. టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి.ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. అదేవిధంగా కళ్యాణ మండపాలలో సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు. తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి .దుకాణాల సమీపంలో ఇసుక, నీరు,రెండు ఫైర్ఎక్స్ట్రి మిషన్లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీపావళి సందర్భంగా జిల్లా పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.టపాసుల దుకాణానికి నిర్దేశిత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. విధ్యుత్,ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల ఎన్ ఓ సి.అనుమతి తప్పనిసరి.ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి.200 లీటర్ల వాటర్ బ్యారల్ ఉంచాలి.నాలుగు ఇసుక బకెట్లు ఏర్పాటు చేసుకోవాలి.నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణంలో ల్యాంప్లు, పెట్రోమ్యాక్స్లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు.జాయింట్ కేబుల్స్ వాడవద్దు. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి.



దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి. గోదాం ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.

## విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంతో ముడిపడి ఉంది

**మెదక్ పట్టణ సిఐ నాగరాజు,సైంటిఫిక్ స్టూడెంట్ ఉప్పులేటి నరేష్**






నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 26:
మెదక్ పట్టణంలో విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంతో ముడిపడి ఉందని పట్టణ సిఐ నాగరాజు,సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ టౌన్ లోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆదర్శ జూనియర్ కళాశాల యందు డ్రగ్స్- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టౌన్ సిఐ నాగరాజు,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మ కాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికం గా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మచ్చేంద్రనాథ్ ,పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాల విద్యార్థినులు





జహీరాబాద్ నీలగిరి వార్త 26:
రాజేంద్రనగర్లోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయ విద్యార్థులు పల్లె బాట పట్టారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారే కాక పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు వ్యవసాయ సాగు పద్ధతులను క్షేత్రస్థాయి లో అద్యాయనం చేస్తున్నారు. గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని పలు గ్రామాల్లో బృందాలుగా పర్యటిస్తున్నారు. వారు తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేస్తూ శిక్షణ పొందుతున్నారు. అంతేకాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకువచ్చేందుకు సహకారం అందిస్తామంటున్నారు. రైతులు దుక్కిలో విత్తనాలు విత్తిన నాటి నుంచి పంట దిగుబడి ఇంటికి చేరే దాకా పాటించాల్సిన ఆధునిక పద్ధతులను వివరిస్తున్నారు. గ్రామాల్లోనే ఉంటూ రైతుల కష్ట సుఖాలను తెలుసుకుంటున్నారు. రైతులు సాగు చేసే విధానం పరిశీలించడంతో పాటు వారికి అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ రోజు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ రంజోల్ గ్రామంలో సీడ్ డ్రిల్ ద్వారా ఆలుగడ్డ విత్తు విధానం పైన, వెల్లుల్లి విత్తు విధానం పైన, అలాగే అరటి గెలల కోత విధానం పైన విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు.

## వెలిచాల రామచందర్ రావుకు శ్రద్ధాంజలి ఘటించి నా శ్రీరాజరాజేశ్వర సంస్కృత విద్య సంస్థలు




**శ్రీరాజరాజేశ్వర సంస్కృత కళాశాలాలో వార్డెన్ గా సేవలు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం లో పర్యవేక్షకులు గా పలు ఆలయ వివిధ శాఖలను విధులు నిర్వహించిన రామచంద్రరావు రాజన్న అనుబంధ విద్యా సంస్థ అయిన శ్రీ రాజరాజేశ్వరి సంస్కృత పాఠశాల మరియు కళాశాల కు వార్డెన్ గా సేవలు అందించారు విద్యార్థులకు అమ్మ నాన్న లాగా ఎప్పుడు అడిగితే అన్నం అప్పుడు పెట్టించేవారు కష్టాల్లో ఉన్న ఏ విద్యార్థికైనా నేనున్నానంటూ భరోసా ఇస్తూ ఎవరినైనా ప్రేమతో ఆప్యాయతగా ఉండేవారు అని సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి అధ్యాపకులు పూర్వ విద్యార్థులు తెలిపారు తన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగిన ఇల్లు కట్టు కుంటున్నారని తెలిసినా ఏమైనా ఆర్థిక సాయం కావాలనా అని అడిగేవారని అందరిని ప్రేమతో చూసేవారని ఎంతో మంచి వ్యక్తిని కోల్పోయామని బాధాతప్త హృదయం తో ఆయన కు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా ఆవుల మల్లారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి ఉపన్యాసకులు చందా ప్రకాష్ భక్తార్ అనిత అధ్యాపకులు నాగజ్యోతి నాగరాజు శ్రీకాంత్ శర్మ రవి శ్రీలత సుమలత సిహెచ్ తిరుపతి, ఏం శిరీష పూర్వ విద్యార్థులు పరుశురాం యాదగిరి తదితరులు శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 102 వాహనం బాలింతలకు ఓ వరం

**అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో...**










జహీరాబాద్ నీలగిరి వార్త 26:
102 వాహనం బాలింతలకు ఒక వరం
అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో... అనే నిదాదంతో ప్రారంభించినటువంటి 102 వాహనం బాలింతల పాలిట వరంల కల్పించిన గత ప్రభుత్వం ఎంతోమంది బాలింతలకు రవాణా సౌకర్యానికి ఉపయోగించుకుంటున్నారు. 102 వాహనంలో పైసా ఖర్చు లేకుండా ఉచితంగా సేవ చేస్తూ బాలింతలను ప్రతి రోజు వారి వారి గ్రామాలకు వెళ్లి తీసుకొని వచ్చి హాస్పిటల్లో చెకప్ చేయించి మళ్ళీ తిరిగి వారి వారి గమ్యాలకు చేరుస్తు 102 బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్న పేదలకి వరంలా సమకూర్చిన 102 వాహనాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రసవ అనంతరం తల్లి బిడ్డలను వారి ఇంటికి తీసుకెళ్లడానికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి డబ్బులు పెట్టుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగించుకొంటున్నారు. గర్భం దాల్చిన మొదటి నెల నుండి వారి గ్రామాలలో ఉన్నటువంటి ఆశ కార్యకర్త ల ద్వారా జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి రక్త పరీక్షలు చెకప్ లు చేపించి వారి వారి గ్రామాలలో వదిలిపెట్టడం జరుగుతుంది. ఇంకా ఎక్కువగా 102 సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్లు కోరుతున్నారు. ఈ సందర్భంగా పైలెట్ దేవయ్య, ఎం చంద్రకాంత్ లను డాక్టర్లు అభినందిస్తున్నారు.



## నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
: బొంరాస్పేట్ మండలం మైలారం గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి ఇటీవల మరణించిన కారణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. నరసింహారెడ్డి మరణించడం చాలా బాధాకరమని, భౌతికంగా ఆయన మన మధ్యలో లేకపోయినా ఆత్మీయంగా మా మధ్యలో ఎల్లప్పుడూ ఉంటాడని సీఎం తెలిపారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి సగ్గు దీలిప్‌కు పదోన్నతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న సగ్గు దిలీప్ కు ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించు ఉత్తర్వులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు శ్రావణ అశోక్ లు పర్యవేక్షకులు విజయ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్లు పురాణం వంశీ మంద స్వామి కూరగాయల శ్రీనివాస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్‌లోని జాతీయ సాహస శిబిరం 2004 శిక్షణకు హాజరైన విద్యార్థిని సంధ్య

**గిరిజన డిగ్రీ మహిళ గురుకుల కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న సంధ్య**

**అభినందించిన ప్రిన్సిపాల్ ఎన్. శ్వేత**



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ మండలంలోని మైనంపల్లి తండాలో ఉన్నా తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా కళాశాల విద్యార్థిని "జె .సంధ్య బీకాం ద్వితీయ సంవత్సరం హిమాచల్ ప్రదేశ్లోని ధర్మశాలలో జరుగుతున్న జాతీయ సాహస శిబిరం- 2024 శిక్షణకు హాజరయ్యారు. అటల్బిహారీ వాజ్ పేయి పర్వతారోహక శిక్షణ సంస్థలో రోప్ క్నాట్, రోప్ బైండింగ్, రాక్ క్లైం బింగ్లో శిక్షణ పొందినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మీనేశ్వరి డా. శ్యామల తెలిపారు. అలాగే ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యన్. శ్వేత విద్యార్థినీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను అభినందించారు.

## కార్తీక మాసం నిత్య దూప దీప కిట్ల పంపిణీ



చందంపేట దేవరకొండ నీలగిరి వార్త
చందంపేట మండలం పోలెపల్లి శ్రీ సీతా రామాంజనేయుయా స్వామీ కనక దుర్గా దేవాలయాలకు గాగిల్లా పురము గ్రామం శ్రీ సీతారామాంజనేయ భవాని శంకరదేవా లయం కనక దుర్గా దేవాలయాల పెద్దమ్మ దేవాలయం లో దూప దీపమ్ నిర్వహణ కై పూజ సామాగ్రి కిట్ దాన ధర్మ చార్టబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అందజేయనైనది సనాతన ధర్మాన్ని సనాతన సమ్సృతినీ ఔనాత్యాని రక్షించే విధం గా దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలోగ్రామీణ ప్రాంతం లోని దేవాలయాలకు పూజ సామాగ్రి విగ్రహా ప్రతిష్ట విగ్రహాల పంపిణి ఈ చార్టిఆధ్వర్యం నిర్వహించడం జరుగు తున్నాయి . పోలెపల్లి గాగిల్ల పురము గ్రామం వెంకట్ నాయక్ తండాలోని శ్రీ సీతారామంజనేయా స్వామి దేవాలయం కనక దుర్గా అమ్మవారి దేవాలయం పెద్దమ్మ దేవాలయం వెంకట్ నాయక్ తండా తుల్జా భవానీ, దేవాలయా లలో ట్రస్ట్ ప్రతినిధి గోలి రాంరెడ్డి ద్వారా ఆయా దేవాలయాల ప్రతినిధులు పోలె పల్లి వంగాల విశ్వనాదం మల్లచారి సీతారామాంజనేయ కుంచకూరి రాజేష్ కనకదుర్గగాగిల్ల పురము దేవోజీ సీతారామా భవానీ శంకర్ మావిల్లా సైదులు ,కనక దుర్గ,పెద్దమ్మ తల్లి,వెంకట్ నాయక్ తండారాజేష్ నాయక్ తుల్జా భవానీ వారికి పంపిణి చేయడం జరిగింది.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**- అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగం.**

**... సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం నాడు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణ దానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందగా ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. సూర్యాపేట జిల్లా ఆసుపత్రి సిబ్బంది పాల్గొని రక్త దాతల నుండి రక్తాన్ని సేకరించారు. అలాగే తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా తలసేమియా పరిరక్షణ స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు.ఈ శిబిరం నందు యువత, పోలీసు సిబ్బంది కలిసి 200 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వర రావు, ఎఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఎఆర్ డిఎస్పి నరసింహా చారి, సూర్యాపేట డిఎస్పి రవి, ఆర్ ఐ నారాయణ రాజు, సిఐలు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి,ఎస్ ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఐఎన్‌టియుసి విద్యుత్ 327 యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

**కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎన్ టి యు సి నేతలు**





నీలగిరి వార్త,హుజూర్ నగర్
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి విద్యుత్ 327 యూనియన్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నాన్నారు.శనివారం యూనియన్ నాయకులు ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో, జాతీయ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు, నాటి రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ జి.సంజీవరెడ్డి నాయకత్వాన 1954లో ఏర్పాటు చేసిన విద్యుత్ 327 యూనియన్,నేటికి 70వ, ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు కందిబండ వెంకటేశ్వర్లు నాయకత్వాన రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ సమక్షంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి,కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ 1994లో చేసిన విద్యుత్ కార్మికుల వేతన ఒప్పంద అగ్రిమెంట్ వలన విద్యుత్ కార్మికుల జీవితాలలో వెలుగు నింపిన ఘనత డాక్టర్ జి.సంజీవరెడ్డి దే అని కొనియాడారు. రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత కార్మికులందరికీ ప్రభుత్వ సహాయం అందే విధంగా కృషి చేస్తానని ఎరగాని నాగన్న తెలిపారు.

ఇటీవల సోషల్ సర్వీస్,ఎక్సలెన్సీ డాక్టరేట్ అవార్డు పొందిన నాగన్న గౌడ్ ని కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు,హుజూర్ నగర్ సబ్ డివిజన్ అధ్యక్షుడు టి.సురేష్,ధర్మారావు, చంద్రమౌళి, నాగరాజు,సురేందర్ రెడ్డి, సుధాకర్,సురేష్ రెడ్డి, జహీర్, రమణారెడ్డి, నరసింహారావు,ఐ ఎన్ టి యు సి నాయకులు బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము,సలిగంటి జానయ్య, మేళ్లచెరువు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి కొత్త నోములు.. బ్రాహ్మణ సంఘం నిర్ణయం

**దీపావళి పండుగ నిర్ణయం**

**31న నివాళిలు, 1న, కేదారేశ్వర నోములు**





దేవరకొండ నీలగిరి వార్త
దీపావళి పండుగ వివరాలను స్థానిక మద్దెలమ్మ దేవాలయం లో సంఘం సహాయ కార్యదర్శి ఆలయ పూజారి గంపా శశికుమార్ శర్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ దీపావళి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని బాణాసంచాలకు దూరంగా ఉండాలని పిల్లలను తల్లిదండ్రులు దగ్గరగా ఉండి బాణాసంచా కల్పించాలని దీపములు వెలిగించి అందరూ బాగుండాలని కోరారు. అదేవిధంగా 31/10/2024 గురువారం రోజున నివాళిలు మరియు 1/11/2024 శుక్రవారం రోజున కేదారేశ్వర నోములు నోచుకోవాలని ఎవరైనా పాత నోములు నోచుకోవాలన్నా గురువారం మధ్యాహ్నం తర్వాత నోముకోవచ్చు అని చెప్పారు ఈ సంవత్సరం స్వాతి కార్తి వచ్చినందున కొత్త నోములు ఉన్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ సహాయ కార్యదర్శి గంపా శశి కుమార్ శర్మ సురభి ప్రభాకర్ శర్మ సురభి సత్యనారాయణ శర్మ సురభి శ్రీ చరణ్ పసునూరి నరహరరావు సంఘ సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితర బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ఎస్ టి పి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్‌కను సందర్శించిన ట్రైని సివిల్ సర్వీస్ బృందం



**పాఠశాలను సందర్శించిన సివిల్ సర్వీస్ బృందం**

**మహిళా సమభావన సంఘాలతో సమావేశం**

**పాఠశాలను సందర్శించి విద్యార్థులతో బోధన**

**సంక్షేమ పథకాలపై అధికారులతో ఇష్ట గోష్టి**



దేవరకొండ నీలగిరి వార్త
ట్రైనీ సివిల్ సర్వీస్‌ల బృందం అర్బన్ డెవలప్మెంట్ వివిధ రకాల సంక్షేమ పథకాల పై విశ్లేషణ పర్యటన చేసిన ఇట్టి పర్యటనలో భాగంగా ఎస్‌టిపి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ మహిళా సంఘాల సభ్యులతో ఇంట్రాక్టింగ్ మీటింగ్ మున్సిపల్ ఆఫీసులో వివిధ సెక్షన్ అధికారులతో చర్చలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ ఏ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్కు నాయక్, టి ఎం సి జగమంతు మరియు ఇతర స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాస ఉత్సవాలు

దేవరకొండ నీలగిరి వార్త






కార్తీకమాసం శ్రీ క్రోధినామ సంవత్సర కార్తీకమాస ఉత్సవాల తేదీలను శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు వనం జగదీశ్వర్ తెలిపారు. తేది: 02-11-2024 శనివారం నుండి 01-12-2024 ఆదివారం వరకు శ్రీ భక్త మార్కండేశ్వర దేవస్థానంలో ప్రతిరోజు ఉదయం 5:00 గంటలకు శ్రీ మహాగణపతి పూజ, 5:30 ని!!లకు సుప్రభాతం, 6:00 గంటల నుండి మూల విరాట్ స్వామి వార్లకు అభిషేకములు, మహా మంగళహారతి, స్వామివార్లకు నివేదన పూజలు గోత్రనామాలతో జరుపబడును. బంధు మిత్రులు, కుల బాంధవులు, భక్త మహాశయులందరూ.... దేవస్థానంలో జరిగే కార్తీకమాస ప్రత్యేక నిత్య పూజలలో.... "తమరి కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించుటకు భక్తులు వారి గోత్రనామాలు, పూర్తి వివరాలు మరియు 316/- రూపాయలు దేవస్థానం కమిటీ వారికి చెల్లించి అధిక సంఖ్యలో గోత్రనామాలు నమోదు చేయించుకుని" శ్రీ భక్త మార్కండేయ, శ్రీ భవానీ మృత్యుంజయేశ్వర, శ్రీ దుర్గామాత మూల విరాట్ స్వామివార్ల ప్రత్యేక గోత్రనామాల పూజలలో పాల్గొనగలరు "ప్రతిరోజు సాయంకాలం 5:30 ని!!ల నుండి 6:00 గంటల సమయంలో దేవస్థానంలో ప్రత్యేకంగా ఆకాశదీపం (దివ్య జ్యోతి) వెలిగించబడును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్ల దివ్య మంగళ ఆశీస్సులు పొందగలరని మనవి.పూర్తి సమాచారం కొరకు సెల్ నెంబర్స్: 9440142560, 9866335243, 9440828436, 9963113475 సంప్రదించగలరు.

## గంజాయి నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పై సాంస్కృతిక కార్యక్రమం



మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 27
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మందిరాల మండలంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల పరిధిలోని జి కొత్తపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారధి ఈర్ల సైదులు (సాయి) కరాబృందం చే ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిషేధం గంజాయి నియంత్రణ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పారిశుద్ధ్యం ఆరోగ్యం ప్రకృతి వైఫల్యాలు ఎలా జరుగుతున్నాయి మనం ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి అనే అంశంపై తెలంగాణ సాంస్కృతిక కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెన్నెల నాగరాజు మాది శంకర్ గడ్డం ఉదయ్ మేడిపల్లి వేణు పాలకుర్తి శ్రీకాంత్ పాక ఉపేందర్ గజ్జి మంజుల సిరిపాంగి రాధ నెమ్మది స్రవంతి పోతరాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పై కరెంటు తీగలు తొలగించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడండి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు**

**ములకలపల్లి రాములు**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 26
మునగాల:మండలంలోని ఆర్, అండ్,బి,రోడ్డు పై నూతనంగా గణపవరం వద్దనిర్మించిన నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది బ్రిడ్జి ఎత్తుగా ఉండటంతో దానిపైన ఉన్న 11 కెవి మరియు ఎల్.టి లైన్ వల్ల ప్రమాదంగా ఉందని వెంటనే అ లైన్ హైట్ లేపటం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం బ్రిడ్జిపై ఉన్న కరెంటు లైన్ ను వారు పరిశీలించారు అనంతరంవారు మాట్లాడుతూ, ప్రయాణికులకు భయంతో వెళ్ళవలసి వస్తుంది కేవలం నాలుగు మీటర్ల ఎత్తులో గల కరెంటు లైన్లు ప్రమాదంగా ఉన్నదని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు వరి కోతల సీజన్ ప్రారంభం కావడంతో ధాన్యాన్ని ట్రాక్టర్ల పై తీసుకు వెళ్ళేటప్పుడు,ఈకరెంటు తీగలు ప్రమాదంగా మారాయని రైతులు. ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గత 15 రోజుల నుండి కరెంటు అధికారులు విన్నవించిన కనీసం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తక్షణమే గణపవరం బ్రిడ్జి పైన ఉన్న కరెంటు లైన్ తొలగించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు గతంలో గణపవరం నుండి తిమ్మారెడ్డిగూడెం వరకు నడిరోడ్డు మీద కరెంటు స్తంభాలు ఉన్నాయి అని ఆ తంబాల వల్ల ప్రయాణికులు యాక్సిడెంట్లుకు గురవుతున్నారని అధికారులకు అనేకసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే బ్రిడ్జి పైనున్నటువంటి కరెంటు లైన్లను తొలగించాలని బ్రిడ్జిపై వెళ్లేటప్పుడు ప్రయాణికులకు అంతరాయం కలగకుండాచర్యలు చేపట్టాలనిచేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి షీ టీం పై అవాహన కార్యక్రమం






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కస్తూర్బా గాంధీ విద్యాలయం నాగిరెడ్డిపేట మండలంలో కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీటీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన కల్పించనైనది. షీ టీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు టి- సేఫ్ ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలి. ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాబృందం సభ్యులు ప్రభాకర్, శేషారావు, సాయిలు, విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది మరియు ఎస్ వో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హామీ

**జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1 ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం**

**శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు**





శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

శేరిలింగంపల్లి : తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి (ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూ జె) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. టి యు డబ్ల్యూ జె రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పి లక్ష్మణ్ రావు , శ్యామ్, శశిధర్ ,ఎల్లేష్ . కర్ర బాబు, నగేష్ పాల్గొన్నారు.

## లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరదనీటి నాలా సమస్య పై జోనల్ కమిషనర్‌తో భేటీ

- సానుకూలంగా స్పందన, కాలనీ వాసుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గత కొన్నేళ్లుగా వర్షం పడిన ప్రతిసారి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వర్షపు నీటి నాలా సమస్య పై లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, స్థానిక కాలనీల వాసులతో కలిసి వెళ్ళి జోనల్ కమిషనర్ ని కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అలాగే కాలనీ వాసుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలని కోరారు, ఉన్న నాలా విస్తరణ చేయకుండా డ్రెయిన్ మళ్లింపు పనుల వల్ల స్థానిక కాలనీ ప్రజలు ఇబ్బంది పడతారని సరైన ప్రణాళిక తో పనులు చేపట్టాలన్నారు, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పందిస్తూ తప్పకుండా శాశ్వత పరిష్కారం దిశగా కాలనీ వాసుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుని,జరిగింది.ఈ పనులు చేపడతామని హామీ ఇచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి, సుదర్శన్ రావు, రాజిరెడ్డి వెంకటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## బాక్స్ కల్వర్ట్ పనులు వేగవంతం చేయాలి

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో భాగంగా వెంకట్ రెడ్డి కాలనీలో జిహెచ్ఎంసీ అధికారులు ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. బాక్స్ నాలా కల్వర్ట్ నిర్మాణంలో ఎవరు అపోహలకు లోనుకావద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, లింగంపల్లి విలేజ్ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, దేవులపల్లి శ్రీనివాస్, రాజా రెడ్డి, కృష్ణ రెడ్డి, సూర్యనారాయణ, వెంకట్ రెడ్డి, రాంచందర్, రవి, ప్రశాంత్ యాదవ్, అనిల్, హరీష్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన స్పీకర్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా పరిధిలోని రాజీవ్ నగర్ లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను గడ్డం ప్రసాద్ కుమార్ పరిశీలించారు. ఆస్పత్రి పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజలకు వైద్యం ఎప్పుడు కూడా అందుబాటులో ఉండడానికి ఈ 100 పడకల ఆస్పత్రిని నిర్మించడం జరుగుతుందన్నారు. వైద్య పరంగా ఏ ఒక్క వ్యక్తికి కూడా నిర్లక్ష్య ధోరణి ఉండకుండా సంపూర్ణంగా వైద్యం అందే విధంగా మీ ఆస్పత్రి ద్వారా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డిఓ వాసు చంద్ర, కళాశాల ప్రిన్సిపల్, ఆసుపత్రి సూపర్డెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లారం మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, రాజీవ్ గృహకల్ప కౌన్సిలర్ జైదుపల్లి మురళి, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజేలో చేరిన సీనియర్ జర్నలిస్టులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

శేరిలింగంపల్లి : తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు టియుడబ్ల్యూజేలో చేరారు. టిఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ లు మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి,



రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ







అబ్దుల్లా పూర్ మెట్ నీలగిరి వార్త (అక్టోబర్26):

స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ అధ్వర్యంలో శనివారం అబ్దుల్లాపూర్ మెట్ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 8,792 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని అన్నారు. స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మీసాల స్టాలిన్ ఎస్ఎఫ్ఐ బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రెసిడెంట్ ప్రణయ్ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రియాంక ,అక్షర వంశీ, ఉపెంధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఈ జి ఎస్‌లో భారీ అవకతవకలు వెంటనే రికవరీ చేయాలి

**నవాబుపేట్ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ**

- కుమ్మరిగూడ గ్రామంలో సుమారు లక్ష వరకు అవినీతి ఆరోపణలు
- అటు ఆశ వర్కర్...ఇటు ఎన్ఆర్ఈజీఎస్ లో పనులు
- మస్టర్ పేమెంట్ అయినట్లు గుర్తించిన సోషల్ ఆడిట్ ఆరోపణలు

**ఒకే వ్యక్తి మూడు జాబ్ కార్డు పై పనిచేసే పేమెంట్ పొందాడని ఆరోపణ**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాలలో ఉపాధి హామీ ఉపాధి హామీ పనులలో జరిగిన పనులను కొన్ని రోజులుగా సోషల్ ఆడిట్ బృందాలు తనిఖీ చేసి శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. సోషల్ ఆడిట్లో భాగంగా ఆయా గ్రామాలలో పనిచేయని వారి పేర్లు మాస్టర్ లో రాసి పేమెంటు అయినటువంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. చాలా గ్రామపంచాయతీలలో మస్టర్ పేమెంట్ జరిగిన సంఘటనలు బహిర్గతం కావడం జరిగింది.

**కుమ్మరిగూడ గ్రామంలో ఎన్ ఆర్ ఈజీఎస్ పనులలో అవకాతవకలు"**

కుమ్మరి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ పనులను తనిఖీ చేయగా సుమారుగా లక్ష రూపాయి వరకు అవకతవకలు జరిగినట్లు సోషల్ ఆడిట్ బృందాలు ఆరోపించారు. సీనియర్ మేటిగా పనిచేస్తున్న వ్యక్తి 43,475 రూపాయలు పనిచేయకుండానే పేమెంట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. మరో వ్యక్తి సుమారుగా 43 వేల రూపాయలు పని చేయకుండా మాస్టర్ పేమెంట్ చేయడం జరిగిందని ఆరోపించారు. కుమ్మరిగూడెం. గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు వికారాబాద్ లో ఉంటూ ఉపాధి హామీ పనిలో పని చేయకుండా మస్టర్ పేమెంట్ చేయడం జరిగిందని సోషల్ ఆడిట్ బృందాలు ఆరోపించారు. ఉపాధి హామీ పనిచేయని వ్యక్తికి నేటికీ కూడా డబ్బులు పేమెంట్ చేయడం జరుగుతుందని ఆరోపించారు. 15,568 రూపాయలు మరో వ్యక్తి పని చేయకుండా పేమెంట్ చేయడం జరిగిందని ఆరోపించారు. సుమారుగా ఈ ఒక్క గ్రామంలోనే లక్ష రూపాయల వరకు అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్ వారు ఆరోపించగా అధికారులు మాత్రం తేలిగ్గా తీసుకోవడం జరిగిందని ఆయా గ్రామాల ఉపాధి హామీ కూలీలు ఆరోపిస్తున్నారు. ఇంత అవినీతి జరిగిన సోషల్ ఆడిట్లో ఎలాంటి న్యాయం జరుగుతుందో వేచి చూడవలసిన అవసరం ఉందని కొంతమంది ఆరోపించారు. సోషల్ ఆడిట్ అనంతరం డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ ఆర్డిటి బృందాలు చేసిన తనిఖీలో మాస్టర్ కి సంబంధించిన పొరపాట్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఒక జాబుకార్డు కు 100 రోజుల పని మాత్రమే కల్పించాలన్నారు.ఒకరి జాబ్ కార్డు మీద మరొకరిని పనిచేయడం సరైనది కాదని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంలో ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిఏబి వరకు విషయంలో జాగ్రత్తగా చేసుకోవాలని సూచించారు.ఈ సోషల్ ఆడిట్లో భాగంగా 1,52,956 రికవరీ చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా 26,500 రూపాయలను వివిధ పొరపాట్ల వల్ల పెనాల్టీ వేయడం జరిగిందన్నారు. కుమ్మరిగూడ గ్రామంలో జరిగిన పెద్ద మొత్తంలో అవినీతిపై మాట్లాడకపోవడం ఎలాంటి న్యాయం జరుగుతుందో వేచి చూడాలని మండల పరిధిలోని ఆయా గ్రామాల ఉపాధి హామీ కూలీలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపీడి సరళ, అంబుడ్స్ మెన్ జి రాములు,ఏవీఎం భార్గవి, ఎంపీడీఓ అనురాధ, ఎస్ఆర్పి రమేష్, ఎంపీ ఓ విజయ్ కుమార్, ఏపీవో, టిఎల్ లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లుతదితరులు పాల్గొన్నారు.

## నాలా సమస్య పై పి ఏ సి చైర్మన్ గాంధీని కలిసిన వెంకట్ రెడ్డి కాలని వాసులు

- నీలగిరి వార్త ఎఫెక్ట్
- సానుకూలంగా స్పందించి న పి. ఏ సి చైర్మన్ గాంధీ





అక్రమ రోడ్డు త్రవ్వకాలను అడ్డుకున్న కాలనీ వాసులు

శేరిలింగంపల్లి, నీలగిరి వార్త

నిన్న రాసిన నీలగిరి వార్త లో వచ్చిన అక్రమ రోడ్డు తవ్వకాలను అడ్డుకున్న కాలనీ వాసులు వచ్చిన న్యూస్ కు గాందీ స్పందించారు. నేను మళ్ళీ వచ్చి చూసే వరకు పనులు ఆపి వేయాఅని అధికారుల ను ఆదేశించారు. శనివారం నాడు పి ఏ సి చైర్మన్ గాందీని వెంకట్‌రెడ్డి కాలనీ వాసులు కలిసి వినతి పత్రం సమర్పించారు ఉన్న నాలాను విస్తరణ చేయకుండా డ్రయిన్ మళ్లింపు పనుల వల్ల స్థానిక కాలనీ ప్రజలు ఇబ్బంది పడతారని సరైన ప్రణాళిక తో శ్వాశ్విత పరిష్కారం చూపాలని వినతి పత్రంలో కోరారు గాంధీ స్పందిస్తూ నేను వచ్చి చూస్తానని అప్పటి వరకు పనులు ఆపాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సినియర్ జర్నలిస్టు పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు,కృష్ణా రెడ్డి, సుదర్శన్ రావు, రాజిరెడ్డి, వెంకటేశ్వర రావు, తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 26):

తల్లితో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్ళిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన హయత్ నగర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఠాణా హౌస్ అదికారి పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిది మైత్రి సిరిపురం, పెద్ద అంబర్ పేట లో ప్రేమలత –మురళీ దంపతుల కుమార్తె శంబోజు సౌమ్య (33) తల్లిదండ్రులతో కలిసి నివాసముంటుంది. సౌమ్య బేగంపేట హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ లో ఉద్యోగం చేస్తుంది. రెండు రోజులు గోవా టూర్ కు వెళ్లుత్తాను అని తల్లి ప్రేమలతో చెప్పింది. తల్లి టూర్ కు వద్దు అని చెప్పడంతో, రెండు రోజులుగా తల్లితో గొడవ పడి ఈ నెల 25న,రాత్రి 7 గంటల సమయంలో ఇంట్లో నుండి ఎవ్వరికీ చెప్పకుండా వెళ్ళి పోయిందని, ఎంతకీ ఇంటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులను, చుట్టు పక్కల ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో తల్లిదండ్రులు శనివారం హయత్ నగర్ ఠాణా లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆడ్మిన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఖమ్మం నుండి హైదరాబాద్‌కు నాన్ స్టాప్ ఏసీ బస్సులు








### ప్రయాణికుల సౌకర్యమే ఆర్టీసీ శ్రేయస్సు

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 26:**
ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్ళు ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రయాణ సమయం తగ్గిస్తూ నూతనముగా ఖమ్మం నుండి హైదరాబాదుకు కొత్త రాజధాని ఏసి నాన్ స్టాప్ బస్సులను ఈనెల.28 నుండి నడపనున్నట్లు ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.
ప్రత్యేకతలు
- కొత్త రాజధాని ఏసీ బస్సులు
ఖమ్మం నుండి ఎల్బీనగర్ కు ప్రయాణ సమయము మూడు గంటలు మాత్రమే
- బస్సులో సెల్ఫోన్ ఛార్జింగ్ పాయింట్ లు కలవు
- వాటర్ బాటిల్స్ ఇవ్వబడును
- ఖమ్మం నుండి దిల్ సుఖ్ నగర్ నాన్ స్టాప్ రాజధాని ఏసీ బస్సుల సమయాలు :- 04.00 ,05.00, 06.00, 07.00, 16.00, 17.00, 18.00, 19.00
- హైదరాబాద్ (ఎంజీబీఎస్ నుండి ఖమ్మం నకు నాస్ స్టాప్ రాజధాని ఏసీ బస్సుల సమయాలు:-
05.00, 06.00, 07.00, 08.00, 16.30, 17.30, 18.30, 19.30
ప్రయాణికులు ఈ సదవకాశమును వినియోగించుకోగలరు మరియు ప్రయాణీకుల ఆదరణ ప్రకారం మరిన్నీ సర్వీసులుపెంచబడును.
నాన్ స్టాప్ బస్సులే కాకుండా అదనంగా 24/7 ప్రతి గంటకు ఒక ఏసి బస్సు కలదు.
- అడ్వాన్స్ టికెట్ బుకింగ్ కొరకు లాగిన్ కాగలరు.

# మిరప పంటలో కాడం కుళ్లు నివారణకు రైతు సదస్సు



**వరంగల్ నీలగిరి వార్త**
నల్లబెల్లి మండల పరిధిలో ముచింపుల బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో మిరప పంట కాడం కుళ్ళు నివారణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బొజ్జం వెంకటేష్ మాట్లాడుతూ.. మిరప పంట సాగు శాస్త్రీయ విధానాల గురించి రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే విధంగా విత్తనాలు ఎంపిక చేసుకొని పంట దిగుబడులు అందే వరకు రైతులు తీసుకునే విధివిధానాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ సుధాటి రజనీకాంత్, మార్కెటింగ్ మేనేజర్ శ్రావణ్ కుమార్, మరియు టిఎస్ఎం రేవూరి విష్ణువర్ధన్ శ్రీనివాస్ వేణు, చారి డిజిఈ : అజహరుద్దీన్ ప్రవీణ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ కర్మాగారం నిలుపుదల చెయ్యాలి సిపిఎం డిమాండ్



**ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది**
ఏలూరుజిల్లా జీలుగుమిల్లి మండల సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండలకమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న "ఆయుధ కర్మాగారాన్ని" వెంటనే నిలుపుదలచేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో ఆయుధ కర్మాగారం పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు జరిగితే స్థానిక గ్రామస్తులందరూ ఒకేతాటిపై వచ్చి మాకొద్దు ఈ ఆయుధకర్మాగారం అంటూ వ్యతిరేకించారు. తొణం గంగులు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ప్రస్తుతం కూటమిప్రభుత్వం మళ్లీ ఈ విషయాన్ని తెరపై తీసుకువచ్చి "ఆయుధ కర్మాగారం నిర్మించడమే" లక్ష్యంగా పెట్టుకొని పనిచేయడం గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేయటమే అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. ఆయుధ కర్మాగారం నిర్మించడం విషయంలో కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో జన సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి తెల్లం.దుర్గారావు, ఎస్.సీతారామయ్య, దావీదు,ఎన్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ -26: జిల్లా కలెక్టరేట్ కు ఆదివారం ఉదయం పలు ప్రారంభోత్సవాలకు డిప్యూటీ సీఎం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలలను పరిశీలించారు. బస్ స్టాప్ పరిశీలన అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో కలెక్టర్ ముచ్చటించారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ కు వచ్చే వారి సౌకర్యార్థం కలక్టరేట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయడం వలన నీడతో పాటు, ఆర్టీసి సేవలు సద్వినియోగం చేసుకొని ప్రశాంతంగా ప్రయాణం చేసి తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. వైరా మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు అనే రైతుతో ఏ పంట సాగు చేస్తున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, మొదలగు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభం చేకూరుతుందని, మొదటి 3 సంవత్సరాలు అంతర్ పంటల వల్ల ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న పంట పొలాలకు పరిహారం అందిస్తామని అన్నారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, తమతో పాటు తమ చుట్టూ వున్న ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బీ ఫార్మసీ విద్యార్థి ధీరజ్ తో మాట్లాడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుబ్లేడు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సైదమ్మ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. డీఎస్సీ పరీక్షలో ఎంపిక కాలేదని తనకు ఏదైనా పాఠశాలలో టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి అందుబాటులో ఉన్న పాఠశాలలో వాలంటీర్ క్రింద ఎంపిక చేస్తామని, రాబోయే రోజులలో ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు సైతం సిద్ధం కావాలని సూచించారు. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన వృద్ధుడు రాజయ్య ఇంటి కొనుగోలు చేసి డబ్బులు చెల్లించలేదని, బెదిరిస్తున్నారని తెలుపగా, వైరా మండల తహసిల్దార్ తో చరవాణిలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి విలువ ఇవ్వలేని పక్షంలో ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకొని ఇప్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆదివారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు పర్యటిస్తారని, కలెక్టరేట్



బస్ స్టాప్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భోజనశాల, ఫీడింగ్ రూమ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్‌లో కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశాలు వస్తాయి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 26:**
బ్రిటీష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం భారతదేశం చేసిన పోరాటంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్యమైన పాత్ర పోషించిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సర్వసభ్య సమావేశం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు హాజరు అయ్యారు ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యుల నియామకాలు మరియు నవంబర్ 20వ తేదీన గాంధీభవన్లో జరగబోయే అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాల గురించి ఇతర అంశాలు చర్చించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జ్ మంఖాల దాసు మాట్లాడారు బూత్ స్థాయి



నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలన్నారు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి సూచన మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన మలుపుకు నాంది పలికింది అన్నారు. నాడు బ్రిటిష్ పాలకుల దుష్ట పాలన విముక్తి కోసం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఉద్యమం చేస్తే రాహుల్ గాంధీ బీజేపీ ముక్త భారత్ కోసం భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర మంత్రి వర్యులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన మొదలుపెట్టిన పది నెలల్లోనే ఎన్నో అద్భుతాలు చేశారన్నారు ఒకవైపు అభివృద్ధి ఒకవైపు సంక్షేమం చేస్తూనే నిరుద్యోగాలకు ఉద్యోగ కల్పన విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి గారు నిరంతరం శ్రమిస్తున్నారు అన్నారు మూసి ప్రక్షాళన, ఫోర్త్ సిటీ , హైడ్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి దయాకర్ రావు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మధిర నియోజకవర్గ అధ్యక్షులు సుబ్బారావు సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు నగేష్ వైరా నియోజకవర్గ అధ్యక్షులు బౌసింగ్ మున్నా పాషా బడే మియా జానీ ఎస్.కె గౌస్ అహ్మద్ అబ్దుల్ ఆహాద్ వసీం ముజాహిద్ గారు సీనియర్ నాయకులు జహీర్ గంగా బాబురావు శ్రీను ఎస్ కే జానీ శివరాం రుక్లోద్దీన్ గారు బాలు రాజ్యం ముజాహిద్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణపై అవగాహన కల్పిస్తున్నాం

### వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 26:**
స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పట్ల అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి తెలిపారు. శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లాలో ఉన్నటువంటి బి.సి., ఎం.బి.సి. కుల సంఘ నాయకులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి ప్రత్యేక బి.సి. కమీషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. బీసీ కమిషన్ చే నవంబర్ 5 న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు



ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వర్గం వారు వారి అభిప్రాయాలు, సమస్యలను ఆరు సెట్లలో వెరిఫికేషన్ ఆఫిడవిట్ తో పాటుగా (రూ.20/- నాన్-జ్యుడీషియల్ స్టాంపు పేపరుపై) తెలుగు లేదా ఆంగ్లం, ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ వారికి అందజేయాలని తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో బీసీ సంఘ నాయకులు మామిడి వేంకటేశ్వర్లు, వీరమల్ల ఊర్మిళ, మరళా లింగయ్య గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, పెరుగు వెంకటరమణ యాదవ్, గద్దె వెంకట రామయ్య, ఆకుల గాంధీ, పల్లెపు సోమరాజు, షేక్ షకీనా, డా. కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల మున్సిపాలిటీలో త్రాగునీటిలో "మురికినీరు"

**గడిచిన 16యేళ్ళుగా బాపట్ల ప్రజలకు త్రాగునీటి ఇక్కట్లు...**
**గత ప్రభుత్వంలో కోన రఘుపతి ఇచ్చినహామీ "నీటి మీద రాతలే"**
**ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్పందిచాలంటూ ప్రజలు విజ్ఞప్తి...**
**ప్రజల గొంతుకై పోరాడుతున్న జై భీమ్ రావ్ భారత పార్టీ బాపట్ల జిల్లాధ్యక్షులు పర్రె కోటయ్య**

**బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**
బాపట్ల పట్టణ మున్సిపాలిటీ పరిధిలో "మూర్తి రక్షణ నగరం" దగ్గర నుండి బాపట్ల పట్టణ ప్రజలందరికీ త్రాగునీరు అందించే పైపులైను ప్రతిసారి లీకులు అవ్వటం జరుగుతుందన్ని శనివారం నాడు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్రజల గొంతుకై పోరాడుతున్న జై భీమ్ రావ్ భారతపార్టీ బాపట్ల జిల్లాధ్యక్షులు పర్రె కోటయ్య ఆధ్వర్యంలో ఆయన తన బృంద సభ్యులతో స్వయంగా పరిశీలించి అనంతరం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పైపులైను కాలం చెల్లిన



పైపులైన్ అవటం వలన ప్రతిసారి లీకులు అవటం వలన బాపట్ల పట్టణ ప్రజలు త్రాగునీరుకి చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ పైపు లైను వేసి నేటికీ సుమారుగా 16సంవత్సరాల అవుతుంది. గత ప్రభుత్వ హయాంలో కోన రఘుపతి కొత్త పైపులైను వేసి బాపట్ల పట్టణ ప్రజలకు త్రాగునీరుకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తానని చెప్పటం జరిగింది.కానీ రఘుపతి ఇచ్చిన హామీ నీటి మీద రాతలు లాగానే ఉండిపోయిందంటూ ఎద్దేవా చేశారు.ఇప్పుడున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఇప్పుడైనా సరే కొత్త 500 బీడు పైపులు వేసి బాపట్ల పట్టణ ప్రజలుకు త్రాగునీరుకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని పర్రె కోటయ్య,కొచ్చర్ల వినయరాజులు సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ఎర్రగొండపాలెంలో పిడిఎస్ బియ్యం దందా..?

### మెరుపు దాడులతో సబ్ కలెక్టర్ " షెహదిత్ వెంకట త్రివినాగ్ "

**ఎర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్ : నీలగిరి వార్త**
వరుస తనిఖీలతో పిడిఎస్ బియ్యం దొంగల గుండెల్లో రైలు పరిగెత్తిస్తున్న మార్కాపురం సబ్ కలెక్టర్ షెహదిత్ వెంకట త్రివినాగ్ .2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయనకు ఇదే తొలిపోస్టింగ్. త్రివినాగ్ హైదరాబాద్ ఐఐటీలో 2020లో బీటెక్ పూర్తి చేశారు.అనంతరం సివిల్ సర్వీసెసకు ఎంపికయ్యారు. విజయనగరంలో ట్రైనీ కలెక్టర్‌గా సేవలందించారు.అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నిత్యం ప్రజా సమస్యల పై దృష్టి పెట్టి, సత్వరమే సమస్యల పరిష్కారములకై అహర్నిశలు శ్రమించి అనతి కాలంలోనే మంచి పేరు ఉన్నటువంటి సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్.ఆయన మరో అడుగు ముందుకేసి మార్కాపురం డివిజన్ పరిధిలో జరుగుతున్నటువంటి రేషన్ బియ్యం నయా దందా పై దృష్టి పెట్టి వరుసగా తనిఖీలు నిర్వహిస్తూ పేదోళ్ల బియ్యాన్ని.. పేదలకే ఉపయోగించేలా తగు చర్యలు



తీసుకుంటున్న విధానంపై ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం నాడు పక్క సమాచారంతో ఎర్రగొండపాలెం పరిధిలో గల సాయిబాబా నగర్ గ్రామంలో జరుగుతున్నటువంటి పిడిఎస్ బియ్యం నిల్వ కేంద్రాలు,ఆపై రవాణా చేస్తున్న రేషన్ బియ్యం లారీ పై మెరుపు వేగంతో దాడులు నిర్వహించి ఒక్కొక్క సంచిలో 50 కేజీలు మేర రేషన్ బియ్యంతో నిండినటువంటి సుమారు 600ల బస్తాల ను పట్టుకొని,కేసు నమోదు చేయించి, దర్యాప్తుకు ఆదేశించారు.

# సీజనల్ డీసీజెస్ అవగాహన కార్యక్రమం





**పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 26.**
మంచిరాజు కుంట,తిరుమలాపురం గ్రామాలలో సీజనల్, డిసీజెస్ అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్ర మంలో పెద్ద దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నిలువ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. కూలర్, ఫ్రీ జూ, టైర్లు, కొబ్బరి బొండాల నీరు లేకుండా చూసుకోవా లన్నారు. కాచి చల్లార్చి వడబోసిన నీరు తాగాలని ప్రజలకు చెప్పా మన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని సూచిం చారు. సీజనల్ డి సి జె ఎస్‌కు సంబంధించి న కర్ర పత్రాలు ఇంటింటికి పంపిణీ చేశామన్నారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.లు కమల కుమారి, వరలక్ష్మి, ఆశ లలిత కుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షుడుఎస్వీ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి



**కర్నూలు నీలగిరి వార్త (26 అక్టోబరు)**
కర్నూలు జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం మరియు కార్యకర్తలకు అండగా ఉంటూ నియోజకవర్గంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సొగనూరు భీమి రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ పరిధిలోకి 152 రెవెన్యూ గ్రామాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి కోసం పరిధి పెంచినట్లు ఉత్తర్వులో పేర్కొన్న ప్రభుత్వం వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ వీటిడిఏ పరిధి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వేములవాడతో పాటు వేములవాడ అర్బన్ మండలం వీటీడీఏ పరిధిలో ఉంది ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల మున్సిపాలిటీతో పాటు బోయినపల్లి ఇల్లంతకుంట ఎల్లారెడ్డిపేటవీర్నపల్లి ముస్తాబాద్ గంభీరావుపేట చందుర్తి రుద్రంగి వేములవాడ రూరల్ కోనరావుపేట మండలాల్లోని 152 రెవెన్యూ గ్రామాలను వీటిడిఏ పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది ఇకనుండి ఆయా మండలాల్లోని గ్రామాలు వీటీడీఏ పరిధిలోకి త్వరలో రానున్నాయి.

# లింగ నిర్ధారణ యంత్రాలను సీజ్ చేసిన అధికారులు

## కామారెడిలో లింగ నిరారణ కలకలం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యదేచ్చగా లింగ నిర్ధారణ చేస్తున్న ముఠా పై హెల్త్ ఆఫీసర్లు, పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఇందులో బాగంగా కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ రైల్వే గేట్ వద్ద ఓ కారులో లింగ నిర్ధారణ చేసే సోనోగ్రఫీ యంత్రం ఉన్నట్లు సమాచారంతో పోలీసులు, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కారును తనిఖీ చేయగా ఇట్టం సిద్ధరాములు కు సంబంధించిన కారులో లింగ నిర్ధారణ యంత్రం లభించింది. దాంతో ఇట్టం సిద్ధరాములను విచారించగా అశోక్ నగర్ కాలనీలోని తన ఇంట్లో మరో యంత్రం లభించింది. రెండు లింగ నిర్ధారణ చేసే యంత్రాలను పోలీసులు, డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇట్టం సిద్ధరాములకు నోటీసు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ వెల్లడించారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా కామారెడ్డి బ్యాట్మెంటన్ అకాడమీ ఇండోర్ స్టేడియం లో ఓపెన్ షటిల్ టోర్నమెంట్

## జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా కామారెడ్డి బ్యాట్మెంటన్ అకాడమీ ఇండోర్ స్టేడియం లో ఓపెన్ షటిల్ టోర్నమెంట్ జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ మేడం ఆదేశాల ప్రకారం టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ షటిల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి విచ్చేసి ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు.

ఓపెన్ క్యాటగిరి డబుల్ పురుషుల విభాగంలో ఈ విభాగంలో 43 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి: అచ్యుత్ రావు మరియు వెంకట్రావు, రెండో బహుమతి: ఎల్లారెడ్డి మరియు రాంప్రసాద్, మూడో బహుమతి: గంగారెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి.

వెట్రన్స్( 45 సంవత్సరాలు పైబడిన వారు)

16 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి: మురళీకృష్ణ మరియు ఆనంద్

రెండు బహుమతి: వెంకటేశ్వర్లు మరియు శంకర్ మూడో బహుమతి: గంగారెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, టౌన్సీ చంద్రశేఖర్ రెడ్డి, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మూడెకరాల భూమి కబ్జా.. పట్టించుకోని అధికారులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాఘవపూర్ గ్రామ శివారులో సర్వే నంబర్ 13/1లో ముత్యంపేట్ గ్రామానికి చెందిన శిరీష్ గౌడ్ 3 ఎకరాల భూమిని కబ్జా చేశాడని చింతామన్ పల్లి గ్రామానికి చెందిన రావుల రాజేశ్వర్ గౌడ్, రావుల మల్లికార్జున గౌడ్, రావుల లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు 1970 సంవత్సరంలో సర్వేనెంబర్ 13/1 లో గత 54 సంవత్సరాల క్రితం మా తాత లింగ గౌడ్ పేరుపైన 3 ఎకరాల భూమి ప్రభుత్వం ఇచ్చారని ఇచ్చినప్పటినుండి ఇప్పటివరకు అదే స్థలంలో ముగ్గురు అన్నదమ్ములం కలిసి పంట పండించుకొని బతుకుతున్నామని అన్నారు, శిరీష్ గౌడ్ మా భూమి పక్కన వేరే వాళ్ల దగ్గర భూమి తీసుకొని అదే చనువు చేసుకొని పక్కన ఉన్న మాభూమిలో నెంబర్ లేని జెసిబితో బ్లేడ్ పెట్టి చదును చేసి కడీలు పాతడం జరిగిందని, మాభూమిలో ఒక డబ్బా ఏర్పాటు చేసి అందులో లిక్కర్దండ చేస్తున్నాడని అన్నారు.ఇది మా భూమి అని వెళ్తే కొంతమంది మైనార్టీ మహిళలను రౌడీ షీటర్లను తీసుకువచ్చి వారితో కొట్టించే ప్రయత్నం చేస్తున్నాడని , ఇట్టి విషయం పైన జిల్లా కలెక్టర్ గారికి పలుమార్లు చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని , అదేవిధంగా ఆర్డీఓ ,ఎంఆర్ఓ కూడా చెప్పడం జరిగిందని వారు కూడా పట్టించుకోవడంలేదని కామారెడ్డిలో అతనికి కొన్ని వైన్సులు ఉన్నాయని డబ్బు ఉందని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నాడని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని గత 74 సంవత్సరాలుగా ఇదే భూమిలో ఉండడం జరుగుతుందని, కావాలంటే మా గ్రామానికి వచ్చి ఎవరిని అడిగినా చెప్తారని70 సంవత్సరాల క్రితం ఇచ్చినటువంటి భూమికి సంబంధించిన పత్రాలు ఉన్నాయని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కొత్త పాస్ బుక్ ఉందని, అధికారులు పట్టించుకొని మాకు న్యాయం చేయగలరని కోరారు.

# జిల్లావ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను పూర్తి స్థాయిలో తొలగించాలని సిపిఐ డిమాండ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మొదటి బైపాస్ వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు మాట్లాడుతూ వేములవాడ సిరిసిల్లలో జిల్లా వ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను పూర్తి స్థాయిలో తొలగిం చాలని డిమాండ్ చేశారు కోనోకార్పస్ వల్ల ప్రజాలకు శ్వాసకోస సంబంధ వ్యాధులు అనారోగ్య సమస్యలు వస్తున్నా యని ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు నిషేదించినప్పటికి గత ప్రభుత్వంలో ప్రజాహానికరమైన చెట్లను హరితహారం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నాటారని బడా కార్పొరేట్ హాస్పిటల్ వారి బందువులై అయి చెట్ల వలన ప్రజలు అనా రోగ్యం పాలైతే వారినుండి డబ్బులు దండుకోవడానికా అని అన్నారు భూమి సారాన్ని భూమిలోపాల కేబుల్ వ్యవస్థలను నీటి ఊటలను ధ్వంసం చేసే కోనోకార్పస్ చెట్లను వేములవాడ నియోజకవర్గ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరుతిన్నాం ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన విషయాన్ని ప్రస్తావించారు ఇకనైనా అధికారులు ప్రభుత్వ పెద్దలు కోనోకార్పస్ చెట్ల తొలగింపు విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని పోర్తిగా తొలగించి ప్రజల ప్రాణాలను



వాతావరణం విసతుల్యం కాకుండా చూడాలని కడారి రాములు సిపిఐ పార్టీ ద్వారా డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన అద్దు శివ కార్యక్రమామాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కోరేపు క్రాంతి గాజుల పోశెట్టి డప్పుశ్రీను కోరేపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టియుహెఫ్ఐడిసి నిధులు 20 లక్షలతో పలు వార్డు లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం లోని 23 28 వార్డులకు గాను గుడి ముందర ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి బద్ది పోచమ్మ ఆలయం వరకు గతంలో ఉన్న మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మాజీ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ప్రత్యేకత చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన టియుహెఫ్ ఐడిసి నిధులు 20 కోట్ల రూపాయల లో భాగంగా 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కౌన్సిలర్ ప్రతాప హిమబిందు రామకృష్ణ మరియు కౌన్సిలర్లతో కలిసి భూమి పూజ చేసిన స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందినటువంటి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుండడంతో గుడి ముందర ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి బద్ది పోచమ్మ ఆలయానికి వెళ్లే రహదారి ఎప్పుడు యాత్రికులతో రద్దీగా ఉండి గుంతలు ఏర్పడడం వల్ల భక్తులకు యాత్రికులకు ఇక్కడున్న ప్రజలకు ఇబ్బంది అవుతుందని గౌరవ కౌన్సిలర్ విన్నపం మేరకు నిధులు 20 లక్షల రూపాయలతో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌన్సిలర్ తో కలిసి ఈ రోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని మా మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత గతంలో మాజీ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ సహకారం మాజీ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన టియుహెచ్ఐడిసి నిధులు 20 కోట్ల రూపాయలతో పార్టీలకు అతీతంగా అన్ని వార్డులకు విలిన గ్రామాలకు అత్యధిక నిధులు కేటాయించి సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మించి అన్ని వార్డులను విలీన గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని వేములవాడ పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణ అభివృధే ధ్యేయంగా మా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తుందని వారన్నారు ఈ సందర్భంగా ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు నిధులు కావాలి అని శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకురావాలని విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బింగి మహేష్ ఏఈ నరసింహ స్వామి గౌరవ కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్యుకేషనల్ హబ్‌గా జుక్కల్ నియోజకవర్గం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జుక్కల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా బిచ్కుంద ఐటిఐ కాలేజ్ ను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి జిల్లాలో కేవలం ఒక్క బిచ్కుంద ఐటిఐ కళాశాలకు మాత్రమే ఈ అవకాశం రావడం పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పట్టుదల, కృషి ఎంతగానో ఉంది. ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ గా అప్ గ్రేడ్ చేసిన ఐటిఐ కళాశాలలో కోర్సులు పూర్తి చేసిన వారికి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయి. కాబట్టి పదో తరగతి పాసైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనవి.పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 9866757695.

# నియోజకవర్గ అభివృద్ధికి 5 కోట్ల నిధులు కేటాయించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి ధన్యవాదాలు

## కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి నియోజక వర్గ అభివృద్ధి కి గాను గతంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి 15 కోట్ల పనులకి ప్రతిపాదనలు పంపగా 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు పంచాయత్ రాజ్ శాఖ ఉత్తర్వులు జారి అయ్యాయి. మిగితా 20 కోట్ల పనులు కూడా త్వరలోనే మంజూరు చేస్తా అని మాట ఇచ్చిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కృతజ్ఞతలు

# సీఐటీయూ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్



నీలగిరి వార్త:

బాన్సువాడ పట్టణంలో మున్సిపల్ కార్మికులందరూ కలిసి శుక్రవారం చలో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్ళినారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎండి ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికులందరూ కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని సమస్యల పరిష్కారం కోసం సి ఎం డి ఏ ఆఫీస్ ముట్టడికి సమస్యలు పరిష్కారం కోరుతూ హైదరాబాద్ వెళుతున్నాము ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుజ్జి గారి సాయిలు, కార్యదర్శి మేతారి రాజు, శివ రాజులు, కంటి రాజేష్, ముక్క గళ్ళ సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన యువకులకు సన్మానం



నీలగిరి వార్త:

బాన్సువాడ గ్రామీణ మండలం జక్కల్ దాని తాండ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీరాలాల్ , ఉపాధ్యాయులు వాజిద్ అలీ ,గ్రామ యువనేత రవి, అంగన్వాడి మేడం, గ్రామస్తులు వారి ఆధ్వర్యంలో శుక్రవారం జక్కల్ దాని తాండ గ్రామం నుండి నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలోకి ఎన్నిక కాబడిన సంతోష్ , జీవన్,లను పాఠశాల తరఫున విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది.మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీఎస్ జక్కల్ దాని తాండప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయూ నికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా స్వామిగౌడ్

నీలగిరి వార్త:

ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రావుట్ల స్వామిగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామకమిటీని ఎన్నుకొన్నారు.ఈమేరకు ఉపాధ్యక్షుడుగా కటకం సాయన్న, ప్రధాన కార్యదర్శిగా మైదాం ప్రతాప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జోగ్గరి సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా నవీన్ కుమార్, మనోజ్, సాయిలు, గంగాధర్, మహబూబ్, హబీబ్, గోపి, శివరామ ప్రసాద్, రాజ్ కుమార్, రత్నాకర్ రెడ్డి, ఫరాన్, తదితరులను ఎన్నుకొన్నారు.